నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్-ములుగు

శనివారం అక్టోబర్19, 2024



కేంద్ర, రాష్ట్ర పథకాలు సకాలంలో లబ్ధిదారులకు అందాలి

మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్

దిశా సమావేశానికి హాజరైన మేయర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్లు

నవతెలంగాణ-వరంగల్

జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే ప్రతి పథకం సకాలంలో లబ్ధిదారులకు అందేలా అధికారులు చూడాలని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ బలరాంనాయక్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, కెఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి మునిసిపల్ చైర్పర్సన్స్ గుంటి రజిత, అంగోతు అరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన ప్రగతి పనుల లక్ష్యాలను సంబంధించి పంచాయతీరాజ్, జాతీయ రహదారుల విభాగం, గ్రామీణ అభివృద్ధి, మెప్మా, రోడ్ల భవనాలు, జిల్లా పరిషత్, గ్రామీణ తాగునీటి సరఫరా, విద్యుత్, వ్యవసాయ, విద్య, వైద్యం, ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం నీటిపారుదల, జిడబ్ల్యుఎంసి, మున్సిపల్ తదితర శాఖల ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న ఎంజీఎన్ఆర్ ఈజీఎస్, నేషనల్ ఫుడ్ సేఫ్టీ, నేషన్ సోషల్ అసిస్టెంట్ ప్రోగ్రాం, దీన్‌దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన, దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, గ్రామీణ్, ప్రధానమంత్రి కృషి సించాయి యోజన, అమత్ 2.0, స్మార్ట్ సిటీ, హదయ్, 15వ ఆర్థిక సంఘం, ఎంపీ లాడ్స్, ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ పోర్టల్, ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్, శ్యాంప్రసాద్ ముఖర్జీ జాతీయ రూర్బన్ మిషన్ పథకాల పురోగతిపై కూలంకషంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన అధికారులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో రాబట్టుకొని ప్రజాప్రతినిధులు అధికారుల సహకారంతో జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళిక ప్రకారం ప్రజల ప్రయోజనార్థం అమలు చేసే ప్రతి పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అవి అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ స్మార్ట్ సిటీ పథకం కింద రూ. 944.67కోట్ల వ్యయంతో 108అభివృద్ధి పనులను చేపట్టగా అందులో 49పనులు పూర్తయ్యాయని మిగతా 59పనులు పురోగ దశలు ఉన్నాయన్నారు. స్మార్ట్ సిటీల పనుల గడువు జులై 2024 నాటికి ముగిస్తుండగా, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి గడువును మార్చ్ 2025 వరకు పెంచడంపై మేయర్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పబ్లిక్ హెల్త్ శాఖ ద్వారా వేసిన మంచి నీటి పైప్లైన్లు లీకేజ్ అవ్వడం వల్ల మంచినీటి సరఫరాలో ఇబ్బందులు కలుగుతున్నాయని, సమస్య పరిష్కరించుటకు మునిసిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులు సమన్వయంతో తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ సత్యశారద, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, నర్సంపేట, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, కేఆర్ నాగరాజు మాట్లాడారు. వరంగల్ నగరం 14వ డివిజన్‌లో అర్బన్ ప్రయిమరి హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. ఈ సమావే శంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



హక్కుల సాధనకు మహిళలు ఉద్యమించాలి

- మహిళ సాధికారత అమలులో బీజేపీ విఫలం

- ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్నమాల

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన కోసం మహిళలు ఐక్యంగా ఉద్యమించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల పిలుపునిచ్చారు. ఐద్వా రామన్నపేట ఏరియా కమిటీ రెండో మహాసభను శుక్రవారం నల్ల రేణుక అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల జెండా ఆవిష్కరించిన అనంతరం మల్లు స్వరాజ్యం, లక్ష్మీ దేవమ్మలకు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రత్నమాల మాట్లాడుతూ సమాజంలో సగం భాగం ఉన్న మహిళల సమస్యలపై, వారి హక్కుల కోసం ఐద్వా దేశవ్యాప్తంగా రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహిళా సాధికారతను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. మహిళలు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో తమవంతు పాత్ర నిర్వహించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. మహిళ సాధికారతపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలన్నారు. భారత ప్రభుత్వానికి పేదలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కేరళ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ఇస్తున్న 14రకాల నిత్యవసర సరుకులు అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలన్నారు. మహిళలపై లైంగిక వేధింపులు పెరుగుతున్నాయని, అందులో భాగంగానే కలకత్తాలో వైద్య విద్యార్థినిపై హత్యాచారం హత్య, అయోధ్య రామాలయంలో యువతిపై అత్యాచారం వంటి సంఘటనలు జరుగుతున్న మోడీ ప్రభుత్వం నోరు విప్పడం లేదన్నారు. ప్రధాని మోడీ భేటీ బచావో బేటి పడావో అంటూ నినాదాలు చేస్తారు కానీ మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఇది మనువాద భావజాలానికి నిదర్శనం అన్నారు. నియోజకవర్గాల విభజన పేరుతో పార్లమెంటులో మహిళా బిల్లును ఆమోదించకపోవడం పురుషాధిపత్య భావజాలానికి నిదర్శనం అన్నారు. బూర్జువ భావాజాల విధానానికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలన్నారు. ఈ నెల 21నుండి 24వరకు కొత్తగూడెంలో జరుగుతున్న ఐద్వా రాష్ట్ర మహాసభలకు బృందాకరత్ హాజరవుతున్నందున జిల్లా నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు.

నూతన కమిటీ ఎన్నిక

మహాసభ అనంతరం రామన్నపేట ఐద్వా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా రంగరాజు విజయ, అధ్యక్షులుగా నల్ల రేణుక, కార్యదర్శిగా సరిత, కమిటీ సభ్యులుగా సంగీత, హేమలత, రాజక్క, శారద, సక్కుబాయి, మంద శారద, స్వరూప, జ్యోతి, లలిత, రాజమణి, రేష్మ ఇందిర 21మందితో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు రత్నమాల తెలిపారు.

రవి కుమార్ సేవలు శ్లాఘనీయం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని ఏనుగల్‌లో ఎన్‌పీడీసీఎల్‌లో ఏఈగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్లిన రవి కుమార్‌ను మండలంలోని చింత నెక్కొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ శుక్రవారం శాలువాతో సన్మానించి ఘనంగా సన్మానించారు. విద్యుత్ శాఖలో పలు సేవలు అందించడం శ్లాఘనీయం అన్నారు. నూతన ఏడిఈగా విధుల్లో చేరిన వాంకుడోతు తిరుపతి నాయక్‌ను శాలువాతో సన్మానించి స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి కస్తూర్బాగాంధీ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-చెన్నారావుపేట



కళా ఉత్సవ పోటీల్లో మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలకు చెందిన విద్యార్థిని రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. హనుమకొండలోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ హై స్కూల్ లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కళా ఉత్సవ పోటీల్లో కస్తూర్బా పాఠశాలకు చెందిన విద్యార్థిని అనూష సోలో సింగింగ్ పోటీల్లో జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి తెలిపారు. జిల్లా స్థాయిలో రెండోస్థానాన్ని సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని అనూషను జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఇతర జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రశంస పత్రాన్ని అందించి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలను, గైడ్ టీచర్ తేజస్విని, పల్లవిని కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతితో పాటు ఉపాధ్యాయులు షాహిన, రజిని, రజిత, రాజ్యలక్ష్మి, యశోద, సుమలత, కమల, కవిత, ఉమ, సుజాత, రజిత, స్వప్నలు అభినందించారు.

వరంగల్ ఆర్టీసి రీజియన్‌లో..

రూ.36.37 కోట్ల ఆదాయం

పెరిగిన ప్రయాణికులు

ఉచిత ప్రయాణంతో పెరిగిన ఓఆర్

రూ. 9.5 కోట్ల అధిక దాయం

ఆర్టీసీ ఆర్‌ఎం విజయభాను

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో దసరా పండుగ సందర్భంగా ఈ ఏడాది రూ.36.37 కోట్ల ఆదాయం వరంగల్ రీజియన్ ఆర్టీసి సాధించింది. ఈనెల 1వ తేదీ నుండి ఈనెల 17వ తేదీ వరకు సద్దుల బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా వరంగల్ రీజియన్‌లో ఆర్టీసి అధికారులు ప్రయాణీకుల సౌకర్యార్థం అధికంగా సర్వీసులను నడిపించారు. ఈ ఏడాది 63.54 లక్షల మంది ప్రయాణీకులను ఆర్టీసి తమ గమ్యస్థానాలకు చేర్చింది. ఇందులో 39.50 లక్షల మంది ఉచితంగా ప్రయాణించిన మహిళలు కాగా, 23.93 లక్షల మంది ప్రయాణీకులు టికెట్‌పై ప్రయాణించారు. ఆక్యుపెన్సీ రేషియా ఈ ఏడాది పండుగల సందర్భంగా 93 సాధించారు. గత ఏడాది బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా రూ.26.87 కోట్ల ఆదాయం రాగా, ఆక్యుపెన్సీ రేషియో 71 మాత్రమే వుంది. గత ఏడాది 41.24 లక్షల మంది ప్రయాణీకులను తమ గమ్యస్థానాలకు చేర్చగా, ఇప్పుడు 63.54 లక్షల మంది ప్రయాణీకులను తమ గమ్యస్థానాలకు ఆర్టీసి బస్సులు చేర్చాయి.

పెరిగిన ప్రయాణికులు

గత ఏడాది దసరా పండుగ సందర్భంగా ఆర్టీసిలో 41.24లక్షల మంది ప్రయాణికులు ప్రయాణిస్తే ఈసారి 63.54 లక్షల మంది ప్రయాణీకులు ప్రయాణించారు. గత ఏడాది కంటే 22.30 లక్షల మంది ప్రయాణీకులు ఈసారి అదనంగా ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించడం గమనార్హం.



ఉచిత ప్రయాణంతో పెరిగిన ఓఆర్

వరంగల్ రీజియన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం ఆర్టీసిలో ఆక్యుపెన్సీ రేషియో అధికమైంది. గత ఏడాది 74 ఆక్యుపెన్సీ రేషియో వుండగా, ఈసారి ఆక్యుపెన్సీ రేషియో 93కు పెరిగింది. అంటే 19 ఓఆర్ అదనంగా పెరిగింది.

రూ.9.5 కోట్లు అధిక ఆదాయం : విజయభాను

వరంగల్ ఆర్టీసి రీజియన్‌లో సద్దుల బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా అదనంగా నడిపిన బస్సులతో గత ఏడాది కంటే అదనంగా రూ.9.5 కోట్ల ఆదాయం వచ్చింది. గతంలో కంటే ఎక్కువ మంది ప్రయాణీలను ఆర్టీసి తమ గమ్యస్థానాలకు చేర్చింది.

పెరిగిన మహిళా ప్రయాణికులు

ఆర్టీసిలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో మహిళలు పెద్ద సంఖ్యలో ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించారు. ఈసారి పండుగ సందర్భంగా 63.54 లక్షల మంది ప్రయాణీకులు మొత్తంగా ప్రయాణించగా, ఇందులో మహిళలు ఉచితంగా 39.60లక్షల మంది ప్రయాణించడం గమనార్హం. టికెట్‌పై 23.93 లక్షల మంది ప్రయాణించారు.

అత్యధిక ఆదాయం వరంగల్ 1 డిపోదే..

ఈసారి పండగ సందర్భంగా బస్సు సర్వీసులపై అత్యధికంగా వరంగల్ 2డిపోనే అత్యధిక ఆదాయాన్ని సాధించింది. వరంగల్1 డిపోలో రూ.5.81 కోట్ల ఆదాయం వచ్చింది. గత ఏడాది రూ.4.99 కోట్ల ఆదాయం మాత్రమే వచ్చింది. రూ. 82 లక్షల ఆదాయం అదనంగా సాధించారు. రెండోస్థానంలో వరంగల్-2 డిపో రూ.4.92 కోట్లు, హన్మకొండ డిపో రూ.4.69కోట్లతో మూడోస్థానంలో వుంది.

హన్మకొండ 469.81, జనగామ 425.29, వరంగల్-1 581.71, వరంగల్-2 492.28, మహబాద్ 250.81, నర్సంపేట 356.91, పరకాల 282.28, తొర్రూరు 418.78, భూపాలపల్లి 359.57 లక్షల్లో ఆదాయం వచ్చింది.

ఓఆర్‌లో తొర్రూరుదే అగ్రస్థానం

వరంగల్ రీజియన్‌లో పండుగ సందర్భంగా ఆర్టీసి ఆక్యుపెన్సీ రేషియోలో తొర్రూరు డిపో అత్యధికంగా 107ఓఆర్ సాధించింది. రెండో స్థానంలో మహబూబాబాద్ డిపో 104, మూడోస్థానంలో పరకాల డిపో 100 ఓఆర్ సాధించడం గమనార్హం.



క్రెచ్ సెంటర్ల ఏర్పాటును రద్దు చేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్

కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల ధర్నా

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా అంగన్‌వాడీ సెంటర్లలో కొత్తగా క్రచ్ సెంటర్లు ఏర్పాటును వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. ధర్నా వద్దకు డీబ్ల్యుఓ శిరీష చేరుకుని ఆందోళనాకారులతో మాట్లాడారు. కలెక్టర్ ఆఫీస్‌లోనికి వెళ్లి అదనపు కలెక్టర్ మహేందర్‌జీతో చర్చించారు. అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ ఇప్పటికే అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా మూడేండ్లలోపు పిల్లలకు టీహెచ్‌ఆర్ ఇస్తున్నారని, మళ్లీ కొత్తగా క్రచ్ ద్వారా బాలల సంరక్షణ పేరుతో కొత్త సెంటర్లను ప్రారంభించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. క్రెచ్ సెంటర్లను ఎన్‌జీఓలకు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మూడేండ్ల పైబడిన పిల్లలను క్రచ్ సెంటర్లకు పంపిస్తే అంగన్‌వాడీలు ఏం పని చేయాలని ప్రశ్నించారు. క్రచ్ సెంటర్ల ఏర్పాటుపై ప్రభుత్వం వెంటనే క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ములుగు జిల్లాలో 40సెంటర్లు సెలెక్ట్ చేసి హడావుడిగా ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నారని, వెంటనే వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. క్రష్ సెంటర్లను ఉపసంహరించుకోవాలని, మినీ నుంచి మెయిన్ టీచర్స్‌గా ప్రమోషన్ పొందిన వారికి టీచర్ వేతనం ఇవ్వాలని లేనిచో ఆందోళన పోరాటాలు చేపడుతామని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శి సరోజన, సమ్మక్క, జమునారాణి, రమాదేవి, ధనలక్ష్మి, సూరమ్మ, సరిత,నర్సమ్మ, రేణుక, పుష్ప, ఇందిరా, రాంబాయి, దీప, లక్ష్మీకాంత, రుక్మిణి, వెంకటేశ్వరి, దేవి, రజిత, పార్వతి, నర్సమ్మ రమ పాల్గొన్నారు.

నేడు ములుగు జిల్లాకు ఎస్సీ ఎస్టీ కమిషన్ రాక

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ

విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ చింత కృష్ణ

నవతెలంగాణ-తాడ్వాయి



ఎస్సీ, ఎస్టీ కమిషన్ అధికారులు శనివారం హైద రాబాద్ నుంచి ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వస్తున్నారని, ములుగు జిల్లా ఏజెన్సీ పరిధిలో గల ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సంబంధిత సమస్యలు కేసులు గలవారు హాజరై వారి సమస్యలు పరిష్కరించుకోవాలని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ చింత కృష్ణ ఒక ప్రకటనలో కోరారు.

కేయూ వీసీగా డాక్టర్ కె ప్రతాప్‌రెడ్డి

తెలంగాణకు ప్రొఫెసర్ యాదగిరిరావు

మహాత్మగాంధీ'కి అల్తాఫ్ హుస్సేన్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా ఉస్మానియా యూనివర్సిటీలో పనిచేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ కె. ప్రతాప్‌రెడ్డిని రాష్ట్ర గవర్నర్, ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాకతీయ యూనివర్సిటీకి చెందిన పలువురు ప్రొఫెసర్లు వైస్‌ఛాన్స్‌లర్ పదవిని ఆశించినా, ఎట్టకేలకు ఆ అవకాశం ప్రొఫెసర్ కె. ప్రతాప్‌రెడ్డికి దక్కింది. కె. ప్రతాప్‌రెడ్డి ఉస్మానియా యూని వర్సిటీలో 2006 నుండి ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. న్యూరో సైన్స్‌లో అనేక పరిశోధనలు చేశారు. 27ఏండ్ల బోధనానుభవం, 33ఏండ్ల పరిశోధన అనుభవమున్న ప్రతాప్‌రెడ్డి ఫిజియాలజీ, బయో టెక్నాలజీలో 5 పుస్తకాలను రాశారు. 22మంది పీహెచ్‌డీ పొందిన వారికి మార్గదర్శకత్వం చేశారు. 10 మేజర్ ప్రాజెక్టులను పరిశోధించారు. ఇండియన్ అకాడమి ఆఫ్ న్యూరో సైన్స్ నుంచి 'పార్మర్స్ ప్రైజ్'ను ప్రతాప్‌రెడ్డి అందుకున్నారు. యుజిసి-బిఎస్ఆర్ మిడ్ కెరీర్ అవార్డును కూడా ఆయన స్వీకరించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో రిజిస్ట్రార్‌గా, జువాలజీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌గా, వార్డెన్‌గా అనేక పాలనాపరమైన పదవులను నిర్వహించారు.

తెలంగాణ యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్‌గా ప్రొఫెసర్ యాదగిరిరావు

తెలంగాణ యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్‌గా కాకతీయ యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ టి. యాద గిరిరావు నియమి తుల య్యారు. వరంగల్ జిల్లా వర్ధన్న పేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన యాదగిరి రావు కెయులో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు.

మహాత్మగాంధీ యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్‌గా ప్రొఫెసర్ అల్తాఫ్ హుస్సేన్

మహాత్మగాంధీ యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్‌గా గతంలో ఇక్కడ పని చేసిన ప్రొఫెసర్ అల్తాఫ్ హుస్సేన్ నియమితులయ్యారు. కాకతీయ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పని చేసిన ప్రొఫెసర్ అల్తాఫ్ హుస్సేన్ గతంలోనూ నల్గొండ మహాత్మ గాంధీ యూనివర్సిటీ వీసీగా పని చేశారు. వరంగల్ జిల్లాకు చెందిన అల్తాఫ్ రెండోసారి వైస్‌ఛాన్స్‌లర్‌గా నియమితులవడం గమనార్హం. వరంగల్ జిల్లాకు చెందిన ఇద్దరు ప్రొఫెసర్లు వైస్‌ఛాన్స్‌లర్లుగా నియమితులు కావడం పట్ల కేయూ విశ్వవిద్యాలయంలో హర్షాతిరేకం వ్యక్తమవుతుంది.

ST.PETER'S INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES

VIDYANAGAR, HANUMAKONDA, TELANGANA – 506001

Email: spipswgl@gmail.com, Website: www.stpeters.co.in,

Mobile: 9000001196

NOTIFICATION FOR ADMISSIONS UNDER "SPOT" AND "CATEGORY-B" - 2024-25

Applications are invited from eligible students for the left over vacancies and dropout seats in Post Graduation (M.Pharmacy and PharmD-PB) for the year 2024-25 in the following branches and also under Category B (Management Quota) :

1. Pharmaceutics 2. Pharmacy Practice 3. PharmD (Post Bac)

Interested candidates may attend for Spot Admissions along with all original certificates and necessary fee on 19th October, 2024 at 10.00 am at our College campus.

For "Category B", Applications can be obtained from the college or downloaded from the college website. Filled in applications should be submitted on or before 26-10-2024. Eligibility & admission procedure is as per the guidelines prescribed by the Convenor,TSPGECET-2024. Candidates admitted under Spot Admissions & "B Category" are not eligible for any fee reimbursement/ scholarship

sd/-Chairman & Correspondent

జీవంజీ దీప్తికి ఘన సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన జీవంజీ దీప్తి ఇటీవల జరిగిన పారఒలంపిక్స్‌లో కాంస్య పతకం సాధించడంతో శుక్రవారం మండలానికి చెందిన వివిధ పార్టీ నాయ కులు, ప్రజా సంఘాల నాయకులు శుక్ర వారం దీప్తి నివాసంలో ఆమెకు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. రాబోయే రోజులలో కూడా ప్రపంచ స్థాయిలో విజేతలుగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్‌కుమార్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు మాజీ జంగిలి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరకుడు రవీందర్, బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు చిన్నపెల్లి దేవేందర్, సతీష్ పాల్గొన్నారు.



నాటుసారా రవాణా చేస్తున్న ఇద్దరు అరెస్టు

నవతెలంగాణ-నర్సంపేట

నాటు సారా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ అధికారులు పట్టు కున్నారు. సీఐ నరేష రెడ్డి కథనం ప్రకారం.. శుక్రవారం మండ లంలోని పర్శ నాయక్ తండా నుంచి నాగూర్లపల్లి మీదిగా నర్సంపేటకు కొందరు వ్యక్తులు అక్రమంగా నాటు సారాను రవాణా చేస్తున్నారని సమాచారం మేరకు ఎక్సైజ్ శాఖ అధికారులు నాగుర్లపల్లి గ్రామ శివారులో నర్సంపేటలోని మాదన్నపేట రోడ్‌లో వాహన తనిఖీలు చేపట్టారు. పర్శనాయక్‌తండాకు చెందిన బానోతు రాజేంద్రప్రసాద్, బానోతు సాంబయ్య అనే ఇద్దరు వ్యక్తులు నాటుసారాను రవాణా చేస్తుండగా వారి వద్ద నుంచి రెండు ద్విచక్ర వాహనాలను, 11లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐలు శార్వాణి, రాజన్న సిబ్బంది రామ్మూర్తి, నాగరాజు, దిలీప్, రంజిత్, హైమద్, వినోద్ పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

క్వింటాల్ కూడా కొనుగోలు జరగని వైనం

దొడ్డు ధాన్యం మిల్లర్లకు అమ్ముకుంటున్న రైతులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒకవైపు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినా రైతులు అధిక తేమ వున్న ధాన్యాన్ని మిల్లర్లకు నేరుగా క్వింటాల్‌కు రూ.2వేల చొప్పున విక్రయించు కుంటడడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం దొడ్డు రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,300లను కనీస మద్దతు ధరగా నిర్ణయించింది. హన్మకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి ఒకవైపు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కూతవేటు దూరంలోనే మిల్లర్లకు రైతులు క్వింటాల్‌కు రూ.2వేల చొప్పున దొడ్డు ధాన్యాన్ని విక్రయించడం గమనార్హం. కొత్తకొండ ఐకేపీ, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి ప్రారంభించినా అక్కడ ఒక్క క్వింటాల్ ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయలేదు. ఈ నెల 15న ఎల్కతుర్తి మండలకేంద్రంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినా నేటికీ ఒక్క క్వింటాల్ ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం గమనార్హం. గత అనుభవాలతో రైతులు ధాన్యాన్ని త్వరితగతిన అమ్ముకోవడానికే మొగ్గు చూపుతున్నారు. కనీస మద్దతు ధర రావాలంటే ప్రభుత్వం చెప్పే నాణ్యతాప్రమాణాలుండేలా చూడడానికి కనీసం 10-15 రోజులు ధాన్యాన్ని ఎండ పెట్టాల్సి వస్తుంది. ఇదే క్రమంలో వాతావరణం అనుకూలించక వర్షాలు కురిస్తే పరిస్థితి మళ్లీ మొదటికొస్తుంది. ప్రస్తుత సీజన్‌లో రాత్రి వేళల్లో తీవ్రమైన మంచు కురుస్తుండడంతో ధాన్యం త్వరితగతిన ఎండే అవకాశం లేదు. దీంతో 17 శాతానికి తేమను తగ్గించడానికి రైతులు తమ ధాన్యాన్ని 10-15 రోజులు ఎండపెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో భారీగా నష్టపోవాల్సి వస్తుంది. కొనుగోలు కేంద్రాల్లో టార్పలిన్లు అవసరం మేరకు వుండకపోవడం, సత్వరమే తూకం వేసి మిల్లుకు తరలించే అవకాశాలు కూడా తక్కువగానే వుండడం, తూకం వేసిన ధాన్యాన్ని మిల్లుకు తరలించడానికి సైతం 5-7 రోజుల సమయం పడుతుండడంతో రైతులు విసిగిపోయారు. గత అనుభవాల నేపథ్యంలో రైతులు తక్కువ ధరకైనా ధాన్యాన్ని త్వరితగతిన విక్రయించడానికి మొగ్గుచూపుతున్నారు.

పచ్చి వడ్లు అమ్ముకుంటేనే లాభం : గీకురు ప్రశాంత్ (కొత్తకొండ రైతు)



1010రకం వరి ధాన్యాన్ని పండించిన.. ఎండిన వడ్లు అమ్ముడుకంటే పచ్చి వడ్లు అమ్ముకుంటేనే లాభం..ఎండిన వడ్లు అమ్ముకుంటే క్వింటాల్ ధాన్యానికి 25కిలోల తరుగు పోతుంది. పచ్చి వడ్ల ధర రూ.1,920 లకు అమ్ముతున్నా.. పచ్చి వడ్లు అమ్ముకోవడం వల్ల తేమ శాతంతో ఇబ్బందులుండవ్.. ఎండబోసి రోజుల పాటు ఎదురుచూడడం ఉండదు.. నగదు వెంటనే వస్తుంది.



నాణ్యతా ప్రమాణాలతో రైతులు సతమతం

వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విధించిన నాణ్యతా ప్రమాణాలపై రైతుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. 17తేమ శాతానికి మించొద్దనడం పట్ల రైతులు అసంతృప్తితో వున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో 17శాతానికి మించి తేమ వుండకుండా చేయడ మనేది కష్టసాధ్యమన్న భావనలో రైతాంగం వుంది. రైతులు 10-15 రోజులు ధాన్యాన్ని ఎండబెడుతూ దానికి కాపలగా వుండడం వారికి సాధ్యపడడం లేదు. దీంతో గత అనుభవాలు, డబ్బుల చెల్లింపుల్లో జాప్యం నేపథ్యంలో త్వరితగతిన ధాన్యాన్ని అమ్ముకుంటేనే అధిక లాభమనే అభిప్రాయాలను రైతాంగం వ్యక్తం చేస్తుంది.

మిల్లర్ల వద్దకే రైతులు..

ఒకవైపు కోతలు జరుగుతుండగానే రైతులు తమ ధాన్యాన్ని హుటాహుటిన మిల్లర్ల వద్దకు తరలించి అమ్మేసుకుంటున్న పరిస్థితి భీమదేవరపల్లి మండలంలో కనిపించింది. పచ్చి వడ్లు అమ్ముకుంటేనే లాభమనే ధోరణిలో రైతాంగం వుండడం కనిపించింది. ధాన్యాన్ని ఎండపెట్టడం ఈ లోపు వర్షాలు వస్తే ధాన్యం తడిసి తీవ్ర నష్టం వాటిల్లుతున్న క్రమంలో తూకం వేయడానికి, మిల్లుకు తరలించడానికి జరుగుతున్న తీవ్ర జాప్యం నేపథ్యంలో రైతులు ధరను తక్కువగా నిర్ణయించినా త్వరితగతిన ధాన్యాన్ని అమ్ముకోవడానికే ఇష్టపడుతున్నారు.

హమాలీ ఖర్చులు తక్కువ.. : అలుగు సుమన్ (కొత్తకొండ రైతు)



పచ్చి వడ్లు అమ్ముకోవడం వల్ల హమాలీ ఖర్చులు ఎండిన వడ్లు అమ్ముకోవడం కంటే తక్కువైతానయ్.. పచ్చి వడ్లు అమ్ముకోవడం వల్ల బస్తాకు తరుగు తీయడం లేదు.. వారం ముందే వరికోతలు పూర్తి చేసుకోవచ్చు..

విద్యారంగ సమస్యలను పట్టించుకోని సీఎం

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్



నవతెలంగాణ-సుబేదారి

విద్యారంగ సమస్యలను పట్టించుకోని ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నారని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం నగరంలోని సుబేదారి ఆర్ట్స్‌కాలేజీలో విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులుఅనేకమైన సమస్యలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నా రాష్ట్రవ్యాప్తంగా గత మూడేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్‌లు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 8కోట్లు స్కాలర్షిప్స్, ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేవన్నారు. అద్దెభవనాల్లో అరకొర వసతులతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దసరా సెలవులు ముగిసిన తర్వాత విద్యార్థులు గురుకులాలకు వెళ్తే ఆ భవనాల యజమాన్యాలు ప్రభుత్వం అద్దె చెల్లించడం లేదని భవనాలకు తాళం వేసిన పరిస్థితి నెలకొందన్నారు. అంతేకాకుండా రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో విద్యరంగ సమస్యలను ఎవరికిచెప్పాలో అర్థం కావడం లేదన్నారు. తక్షణమే విద్యాశాఖమంత్రిని నియమించి సీఎం విద్యారంగ సమస్యలపై దృష్టిసారించి సమస్యలను పరిష్కరించాలన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్ కుమార్, అభిషేక్, సందీప్, రాజ్‌కుమార్, ప్రవళిక, శిరీష, మానస, అనూష తదితరులు పాల్గొన్నారు.

కేయూలో ఇష్టారాజ్యంగా చెట్ల నరికివేత



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీలో చెట్లనరికివేత వివాదాస్పదమైంది. అనుమతికి మించి కే యూలో చెట్లను కొట్టి వేశారు. అటవీ శాఖ అధికారుల నుండి 10 చెట్లకు పర్మిషన్ వస్తే సుమారుగా 90 నుంచి 110 వరకు చెట్లు కొట్టారు. కానీ, ఫారెస్ట్ అధికారులు పదిచెట్లకు మాత్రమే పర్మిషన్ ఇచ్చారు. ఇందుకుగానూ చెట్టుకు రూ.500ల చొప్పున 10చెట్లకు రూ.5వేలు చెల్లించారు. మిగిలినవి ఇటువంటి పర్మిషన్ లేకుండా చెట్లు కొట్టడం జరిగింది. కేయూ రిజిస్ట్రార్ పేరు మీదుగా పది చెట్లను నరకడానికి పర్మిషన్ వచ్చింది. కానీ ఇష్టానుసారం ఎటువంటి పర్మిషన్ లేకుండా చెట్లు కొట్టడంతో కొందరు అధికారుల ప్రమేయం ఉందని తెలుస్తున్నది. ఫారెస్ట్ అధికారులు చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలపరిధిలోని పెంబర్తికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ జోరుక ధరణి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా శుక్రవారం వారి నివాసానికి ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ వైస్‌చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, వీసం సురేందర్ రెడ్డి, చరణ్, రమేష్ పాల్గొన్నారు.

జర్నలిస్ట్ సుభాష్ కుటుంబానికి పరామర్శ

మండలంలోని భీమారంకు చెందిన జర్నలిస్టు నాయకపు సుభాష్ గౌడ్ ఇటీవల గుండెపోటుతో మరణించగా శుక్రవారం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ రాష్ట్ర నాయకులు బిఆర్ లేనిన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం సదయ్య, అర్షం రాజకుమార్, గాడిపల్లి మధు, బొడిగా శ్రీనివాస్, గడ్డం శివరాం ప్రసాద్, బూర సారంగపాణి, ఆకులకుమార్, సురేందర్‌రెడ్డి, పోలేపల్లి బుచ్చిరెడ్డి, రాయపురం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన రిపోర్టర్ గన్ను సంతోష్ తల్లి ధనలక్ష్మి, సాధోనిపల్లిలో జంగా సమ్మయ్య తల్లి సాంబలక్ష్మి, పత్తిపాకలో దామెర మల్లయ్య అనారోగ్యాలతో బాధపడుతూ ఇటీవల మరణించగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి బాధిత కుటుంబాలను సందర్శించి వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. శాయంపేట మాజీ సర్పంచ్ వలుపదాసు చంద్రమౌళి ఓపెన్‌హార్ట్‌సర్జరీ చేసుకొని రాగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పరకాల ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, మాజీ ఉపసర్పంచ్ సుమన్, నాయకులు మోహన్, కరణ్ బాబు, సుమన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని హౌజుబుజుర్గుకు చెందిన ఉద్యమకారుడు నీలం కుమార్-స్రవంతి జాతీయ రహదారిపై కటాక్షపూర్ చెరువు మత్తడి రోడ్డుపై ప్రమాదానికిగురికాగా నీలం స్రవంతి తలకు తీవ్ర గాయమై హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందింది. శుక్రవారం మాజీ ఎంపీపీ మార్క సుమలతరజనీకర్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో జన్ను కుమార్, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ఉద్యోగ విరమణ చేస్తున్న హెచ్ఎంకు ఘనసన్మానం



నవతెలంగాణ-వేలేరు

మండలంలోని ఎర్రబెల్లి ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం గా సేవలందించి ఉద్యోగ విరమణ చేస్తున్న వెన్నవరం చంద్రశేఖర్‌రెడ్డి, ఆయన సతీమణి సుకన్య దంపతులను హెచ్ఎం గణపతినాయక్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎస్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షులు కారం రవీందర్‌రెడ్డి, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, ఎంఈవో మొగిలిచర్ల చంద్రమౌళి, హెచ్ఎం జి,రాజన్న, యూనియన్ నాయకులు ఫలిత శ్రీహరి, ఉపాధ్యాయులు మూలరాధిక, రోడ్లబాను ప్రసాద్‌రెడ్డి, గంటే సదయ్య, సిఆర్పిలు శ్రీనివాసు, వెంకటేశ్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

భారత ఆహార సంస్థ కాజీపేట ఆధ్వర్యంలో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ పిలుపు మేరకు భారత ఆహారసంస్థ వారు శుక్రవారం నాడు సోమిడి యాదవ నగర్‌లో విజిలెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత ఆహార సంస్థ మేనేజర్లు మోహన్‌కృష్ణ, సునీల్, రవికుమార్ లు పాల్గొని మాట్లాడుతూ అవినీతిని ఎలా నిరోధించాలి అని తెలుపుతూ అవినీతి నిరోధక వెబ్‌సైట్లు వాడకంపై ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సీఐ ఉద్యోగులు అనిల్, జగదీష్, ఐతరాజు, హరికృష్ణ, కార్తీక్, సాయికుమార్, వీరస్వామి, అంగన్‌వాడీ కార్యకర్తలు మరియమ్మ, కవిత, రజితలు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులకు దూరం



నవతెలంగాణ-హసన్‌పర్తి

వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ శాంతారాం కర్ణ అన్నారు. శుక్రవారం హసన్‌పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల యందు పర్యావరణ మిత్ర ఎన్జిసి యూనిట్ ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఎ.వెంకట్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, రాధా కుమారి, సబిహబేగం, వై.అరుణ, సిహెచ్.సంధ్య, జి.సంధ్య, సుచిత్ర, సుధా రాణి, ప్రవళిక, దేవిక, సరిత, భవాని తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ జిల్లా కాజీపేట మండలం కడిపికొండలోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య శుక్రవారం సందర్శించారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యతో పాటు ఏకరూప దుస్తులు, టెక్స్, నోట్‌బుక్స్ పంపిణీకి సంబంధించిన వివరాలను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకుని పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పాఠశాలలో ఏవైనా సమస్యల పరిష్కారానికి సంబంధించి ప్రతిపాదనలు అందజేస్తే చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల తహసీల్దార్ బావు సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గ్రూప్ పరీక్షల నిర్వహణకు అధికారులు సన్నద్ధం కావాలి

- టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-సుబేదారి

గ్రూప్ పరీక్షల నిర్వహణకు అధికారులు సిద్ధంకావాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ గ్రూప్స్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ సన్నద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. నవంబర్17,18 తేదీల్లో నిర్వహించు గ్రూప్-3 పరీక్షలు డిసెంబర్ 15,16 తేదీల్లో నిర్వహించు గ్రూప్-2 పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. జిల్లాల్లో చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని, ఈ ప్రక్రియ రేపటిలోపు పూర్తి చేయాలని కమిషన్ చైర్మన్ కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్-3 పరీక్షకు 83 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి 10మంది సీనియర్ జిల్లా స్థాయి అధికారులను నియమించడం జరిగిందని, పరీక్ష కేంద్రాలు పరిశీలించి వెంటనే, అప్ లోడ్ చేస్తామని, 2 స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పోలీస్, రెవిన్యూ, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు రావద్దు : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-భీమదేవరపల్లి

ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు మండలంలోని కొత్తకొండలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. జిల్లాలో 154కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గత రెండు రోజులక్రితమే ఐకేపీ నిర్వాహకులకు శిక్షణ పూర్తయిందని ఐకెపి పీఏసీ కేంద్రాలు కొనుగోలులో ఇబ్బందులు రావద్దన్నారు. క్వింటాల్‌కు మద్దతు ధర రూ.2320లు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సన్నరకం ధాన్యానికి మద్దతుధరతో పాటు రూ. 500లు బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు 1.60లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రావచ్చునని అంచనా వేశామన్నారు. ప్రస్తుతం 60 వేల మెట్రిక్ టన్నుల సన్న రకాలు, 60వేల మెట్రిక్ టన్నుల దొడ్డు రకాలు కొనుగోలు కోసం ఏర్పాట్లు సిద్ధం చేశామని అన్నారు. రైతు వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపు బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు. తరుగుదల పేరిట ఎక్కువ తూకం చేస్తే నిర్వాకులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముందు అంగన్వాడి సెంటర్ పనితీరును పరిశీలించి పోషకాహారం అందించడంలో పొరపాట్లు జరగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డీవో నాగపద్మజ, డీపీఎం ప్రకాష్, డీడబ్ల్యుఓ జయంతి, డీఎం మహేందర్, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఎంపీడీవో వీరేశం, డీటీ సూర్యనాయక్, సిడిపిఓ స్వరూప , ఏవో పద్మ, ఏపీఎం దేవానందం, వివో అధ్యక్షురాళ్ళు అనూష, జ్యోతి, స్వరూప పాల్గొన్నారు.

రైతాంగ సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే నాగరాజు

- కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు రావద్దు
- సన్నరకాలకు క్వింటాల్‌కు రూ.500లు బోనస్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పేర్కొన్నారు. 44 డివిజన్ పరిధిలోని కడిపికొండ సూర్యకుటీర్‌లో కాజీపేటదర్గా ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్నవడ్లకు మార్కెట్ ధరతో పాటు రూ.500లు బోనస్ అందిస్తున్నట్లు దీని కోసం రూ. 25వేల కోట్ల నిధులను సమకూర్చినట్లు తెలిపారు. ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు ఎన్ని క్వింటాళ్ల పండించి నా రూ.500లు బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. రెండు రకాల కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేసి దొడ్డు రకం, సన్నరకం వడ్లను వేరువేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడురోజుల్లో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం త్వరలోనే తెల్లరేషన్ కార్డుదారులకు రేషన్‌షాప్‌ల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోందన్నారు. అలాగే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం, గురుకులాలకు సన్న బియ్యం అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సన్నవడ్లకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే రూ.18వేల కోట్ల రుణాలు మాఫీ చేసిందని మరో 3,4, నెలలలో మరో రూ.12వేల కోట్ల రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని, వనరులను దృష్టిలో పెట్టుకొని రాజకీయ పార్టీలు మాట్లాడాలని సూచించారు. 43లక్షల మంది రైతులకు రూ.31వేల కోట్ల రుణాలను మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. అర్హులైన రైతులందరికి రుణ మాఫీ జరుగుతుందని, ఎవరూ అధైర్యపడవద్దన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళల ద్వారా నిర్వహించాలానే ఐకేపీ, పీఏసీఎస్‌ల అధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే తన దష్టికి తీసుకురావాలని అన్నారు. అనంతరం పాక్స్ ద్వారా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కోసం రూ.5 లక్షల రూపాయల చెక్కును అందజేసినారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య , పీఏసీఎస్ చైర్మన్, డైరెక్టర్స్, వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, కార్పొరేటర్స్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అజర హాస్పటల్‌లో సంక్రమణ నివారణ, నియంత్రణ అవగాహన కార్యక్రమం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

శుక్రవారం ములుగురోడ్డులోని అజర హాస్పిటల్స్‌లో ఐకాప్ ఇన్ఫెక్షన్ ప్రివెన్షన్ కంట్రోల్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అజర హాస్పిటల్ ఎండీ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, ప్రముఖ మైక్రోబయాలజిస్ట్ డాక్టర్ శ్రీదేవి, అజర హాస్పిటల్ ఇంటెన్సివ్స్ డాక్టర్ ఫసియుద్దీన్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు హాస్పిటల్స్‌లో ఇన్ఫెక్షన్‌ల నివారణ, రోగిభద్రతను పెంపొందించడం, హాస్పిటల్స్‌లో ఇన్ఫెక్షన్‌ను ఎలా నివారించాలి, ఆరోగ్యసంరక్షణ, పర్యావరణం పరిశుభ్రత, యాంటి మైక్రోబియల్ రెసిస్టన్స్ ఇది బాక్టీరియా, వైరస్, శిలింద్రాలు, పరాన్న జీవులు వంటి సూక్ష్మ జీవుల ద్వారా సంభవించే ప్రపంచ ఆరోగ్యసంక్షోభం ఆరోగ్య సంరక్షణ సంబంధిత అంటూ వ్యాధుల నుండి సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి వరంగల్, హనుమకొండ, కాజీపేటలోని వివిధ హాస్పిటల్స్ లోని డాక్టర్లు , నర్సులు మొత్తం 100 మందికిపైగా హాజరయ్యారు.

అజర హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన ఇన్ఫెక్షన్ ప్రివె న్షన్ కంట్రోల్ అవేర్నెస్ ప్రోగ్రామ్ 6 స్టాల్స్‌ని సందర్శించారు. ఇన్‌ఫెక్షన్‌ను ఏ విధంగా నివారించవచ్చు అనేది ఈ స్టాల్స్ ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ హాస్పిటల్స్ డాక్టర్లు, నర్సులు ఈప్రోగ్రామ్ ద్వారా ఇన్ఫెక్షన్ ఎలా నియంత్రించాలనే అంశాన్ని నేర్చుకున్నారని అజర హాస్పిటల్‌పై ప్రశంసలు కురిపించారు. అజర హాస్పిటల్‌కు వచ్చేరోగులను ఇన్ఫెక్షన్ నుండి సంరక్షించడం లో రోగులకు మెరుగైన వైద్యం అందించడంలో అజర హాస్పిటల్ ముందు వరుసలో ఉంటుంది అని డాక్టర్ శివసుబ్రహ్మణ్యం తెలిపారు.

టాపర్స్ డిస్నీ అకాడమీ ప్రారంభం

- అత్యాధునిక సౌకర్యాలతో ఐఐటి, నిట్ కోచింగ్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ కిషన్‌పురలో నూతనంగా ఏర్పాటు చేసిన టాపర్స్ డిస్నీ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి హాజరై అకాడమిని ప్రారంభించారు. అనంతరం సెంటర్ హెడ్‌అండ్ డైరెక్టర్ చల్లా రాజిరెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక సౌకర్యాలతో స్మార్ట్‌బోర్డ్స్, డిజిటల్ కంటెంట్, ఐఐటి, నీట్ కోచింగ్‌లో సుదీర్ఘ అనుభవం కలిగిన ఫ్యాకల్టీ, విశాలమైన తరగతిగదులు, పరిమితమైన విద్యార్థులతో ప్రతీవిద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధతో బోధన చేయనున్నట్లు తెలిపారు.

6వ తరగతి నుండి 12వ తరగతి వారికి ఉదయం 5 నుండి 7:30 వరకు, సాయంత్రం 6 గంటలకు 8:30 గంటల వరకు తరగతు లు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులకు ప్రతీఆదివారం పరీక్షలు నిర్వహించి వారి ప్రతిభఆధారంగా ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో ఆ సబ్జెక్టుపై మరింత శ్రద్ధపెట్టి బోధన చేస్తామన్నా రు. ఈకార్యక్రమంలో మోషన్ కళాశాల డైరెక్టర్ వేణుగోపాల్‌గౌడ్, నాయకులు సుగుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-ఐనవోలు

ప్రభుత్వ గురుకుల ఉపాధ్యాయులు, అధ్యాపకులు అందరూ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బాధ్యులు బ్రహ్మాచారి, విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్,పరమేశ్వర్ కోరారు. గురుకుల పాఠశాలను, పున్నేలు, నందనం, కక్కిరాలపల్లి, మరియపురం,పంథిని పాఠశాలలను సందర్శించి ఓటరు నమోదు ఫారాలను పంపిణీ చేశారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి మళ్లీ మరోసారి అలుగుబెల్లి నర్సిరెడ్డి ని ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. మొదటగా అయినవోలు మండల విద్యాధికారి ఆనందంకి అందించి ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.దీప



నవతెలంగాణ-నయీంనగర్

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 4వ రాష్ట్ర మహాసభల ను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి ఎల్.దీప కోరారు. హనుమకొండ రాంనగర్‌లో శుక్రవారం ఐద్వా మహాసభల పోస్టర్‌ను ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం దీప మాట్లాడుతూ అనునిత్యం మహిళాసమస్యలపై, మహిళా సాధికారత, హక్కుల సాధనకై పోరాడుతున్న మహిళా సంఘం ఐద్వా అన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించే దిశగా చట్టసభల్లోను 33శాతం రిజర్వేషన్ కల్పించాలని ఐద్వా పోరాటాలను నిర్వహిస్తుందని, మహిళలు, యువతులపై జరిగే లైంగికదాడులను ఖండిస్తూ నిర్దిష్టమైన చట్టాల కోసం విరోచితంగా పోరాటాలు చేస్తుందని పేర్కొన్నారు.

ఈనెల 21,22,23 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మూడురోజులపాటు జరిగే ఐద్వా రాష్ట్ర మహాసభలకు జిల్లాకమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఐద్వా ఉపాధ్యక్షురాలు ఎ.తార, జిల్లా సహకార్యదర్శి ఎం.రమాదేవి, కమిటీ సభ్యులు కె.రాధిక, బి.రాజేశ్వరి, యు.స్వప్న, బి.రాధ, ఎం.వసంత, పి.అనూష,జి.అనిత, కె.విమల, డి.లక్ష్మి, బి.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటు

'నవతెలంగాణ' కథనానికి స్పందన



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని వివేకానంద పాఠశాల సమీపంలో విరిగి ప్రమాదకరంగా ఒరిగిపోయి ఉన్న విద్యుత్ స్తంభంస్థానంలో విద్యుత్ అధికారులు శుక్రవారం కొత్తవిద్యుత్ స్తంభాన్ని అమర్చారు. 'విద్యుత్ స్తంభంతో పొంచిఉన్న ప్రమాదం' అనే కథనం 'నవ తెలంగాణ'లో ప్రచురితమైన విషయం విధితమే. ఈ కథనానికి స్పందించిన విద్యుత్ అధికారులు శుక్రవారం విరిగి వంగిన విద్యుత్ స్తంభం పక్కనే మరొక కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. కొత్త స్తంభం ఏర్పాటు చేయడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

న్యూశాయంపేటలో ప్రభుత్వ భూమిని రక్షించాలి

- డిప్యూటీ తహసీల్దార్‌కి సీపీఐ(ఎం) వినతి పత్రం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

న్యూశాయంపేటలోని ప్రభుత్వ భూమిని రక్షించాలని కోరుతూ సీపీఐ(ఎం)కాజీపేట మండల ఇన్చార్జి ఓరుగంటి సాంబయ్య కాజీపేట డిప్యూటీ తహసిల్దార్‌కి శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ 31వ డివిజన్ న్యూశాయంపేట ప్రాంతంలోని సర్వేనెంబర్ 579 లోని ప్రభుత్వ భూమిని సర్వే చేయించి భూ కబ్జాదారుల నుండి రక్షించాలన్నారు. గతంలో నాటి కలెక్టర్ వాకాటి కరుణ సర్వే చేయించి హద్దులు నిర్ణయించి ఆభూమిని రక్షించగా కొద్దికొద్దిగా భూమి దురాక్రమణకు గురవుతూ నే డు భూకబ్జాదారులు, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు ఆ భూమిని ఆక్రమిస్తూ, విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఆ భూమిని రక్షించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్‌సెల్‌లో అదనపు కలెక్టర్‌కి విన్నవించగా వెంటనే స్పందించి కాజీపేట తహసిల్దార్‌కు ఫైల్ పంపిస్తామని అక్కడ సంప్రదించాలన్నారన్నారు. ఈ సమస్యపైన కాజీపేట తహసిల్దార్ వెంటనే స్పందించి ఆ భూమిని సర్వేచేయించి భూకబ్జాదారుల నుండి భూమిని రక్షించాలని కోరారు. అదేవిధంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని డిప్యూటీ తహసిల్దార్‌కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్, కళకోటి విమల, డి గోజు లక్ష్మి, భూక్య రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

తూకంలో మోసం చేసిన వ్యక్తులపై కేసు నమోదు



నవతెలంగాణ-కమలాపూర్

తప్పుడు తూకంతో పత్తికొనుగోలు చేస్తూ రైతులను మోసం చేసిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు. సీఐ కథనంమేరకువివరాలిలా ఉన్నాయి. మండలంలోని వంగపల్లిలో అంబాల, పంగిడిపల్లి గ్రామాలకుచెందిన ఇద్దరు యువకులు గుండ్ర రాజ్‌కుమార్, సానబోయిన అశోక్‌లు గత కొద్దికాలంగా గ్రామాల్లో ట్రాలీ వాహనాల్లో తిరుగుతూ పత్తికొనుగోలు చేస్తూ వ్యాపారం చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం వంగపల్లికి చెందిన కొలిపాక కుమారస్వామిఅనే రైతు తన అవసరానికి చిల్లర కాంటాలతో పత్తిని కొనుగోలు చేస్తున్న యువకులకు శుక్రవారం విక్రయిస్తున్న క్రమంలో ఎలక్ట్రానిక్ కాంటాలో మోసం జరుగుతున్నట్లు గమనించి ప్రశ్నించాడు. యువకులు తడబడడంతో అందులో ఓ వ్యక్తి జేబులు పరిశీలించ గా అందులో రిమోట్‌కార్ తాళపుచెవి ఉంది. దానితో ఆపరేట్ చేయగా ఒక్కో సారి 10కిలోలు, మరోసారి 10 కిలోలు బరువు తగ్గడంతో మోసం చేస్తున్నారని గమనించిన రైతు పోలీసులకు సమాచారం అందించగా పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఈ విషయాన్ని సీఐ హరికృష్ణ తూనికలు, కొలతల శాఖ జిల్లా అధికారి శ్రీలతకు సమాచారం అందించడంతో ఎలక్ట్రానిక్ కాంటతోఎలా మోసం చేస్తున్నారో ప్రత్యక్షంగా మోసగాళ్లతోచేసి చూపించారు.మోసంచేసిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

సింపోజియంతో సమాజానికి ఎంతో ప్రయోజనం



నవతెలంగాణ-హసన్‌పర్తి

సింపోజియంతో సమాజానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని హైదరాబాద్ జిఇ ఎలక్ట్రికల్ ఆర్ అండ్ డి సీనియర్ ప్రిన్సిపాల్,ఆర్కిటెక్ గౌరవ్ కుమార్ అగ్రా అన్నారు.శుక్రవారం కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో జాతీయ స్థాయి విద్యార్థి సాంకేతిక సింపోజియం సమ్యోధిని-24 ను,సిల్వర్ జూబ్లీ సెమినార్ ను గౌరవ్ కుమార్ అగ్రా పాల్గొని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌరవ్ కుమార్ అగ్రా మాట్లాడుతూ స్టార్టప్‌లపై ఇన్నోవేషన్, ఇండస్ట్రీ దక్పథంలోని ముఖ్యాంశాలను వివరించారు. ఇన్నోవేషన్ అనేది ఆచరణీయమైన కొత్త సమర్పణ ,సష్టిలో ఆవిష్కరణ వంటి రెండు భాగాలను కలిగి ఉంటుందని, నెట్‌ఫ్లిక్స్, హాట్‌స్టార్ ఆవిష్కరణకు ఉత్తమ ఉదాహరణలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి, కిట్స్ వరంగల్ గవర్నింగ్ బాడీ సభ్యులు రిటైర్డ్ జడ్జి కె. దేవీప్రసాద్ అడ్మినిస్ట్రేటివ్ కమిటీ సభ్యులు డాక్టర్ వి.పవన్ కుమార్, డీన్‌లు వివిధ విభాగాల హెచ్ఓడీలు, డీన్ స్టూడెంట్ ఎఫైర్స్ ప్రోగ్రాం కన్వీనర్ ప్రొఫెసర్. ఎం.శ్రీలత, అసోసియేట్ డీన్, ప్రోగ్రామ్ కో-కన్వీనర్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎం.నరసింహారావు, ఐయస్‌టి ఈకిట్స్ చాప్టర్ చైర్మన్, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్, టి.మధుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొగులు.. గుబులు

ఓ వైపు కోతకొచ్చిన పొలాలు... మరో వైపు అకాల వర్షం



నవతెలంగాణ-మల్హర్‌రావు

అయితే అతివృష్టి లేదా అనావృష్టి రైతులను నిండా ముంచుతోంది. వారి ఆశలను అకాల వర్షభయం వెంటాడుతోంది. మూడు వారాల క్రితం పొలాలకు కాల్వల ద్వారా నీరు అందక ప్రాజెక్టులు, చెరువుల, బోర్ బావుల కింద కొన్ని ఎండిపోయాయి. ప్రస్తుతం పొలాల కోత దశలో ఉన్నాయి. నా లుగైదు రోజులుగా వాతావరణంలో మార్పులు వచ్చి పొద్దంతా ఎండ సా యంత్రం కాగానే కారు మబ్బులు, చిరు జల్లులు కురుస్తుండటంతో రైతులు ఆందోళన గురివుతున్నారు. మండలంలో మొత్తం 10,348 ఎకరాల్లో వరి పంటలు వేశారు. ప్రభుత్వం సన్నాలకు రూ.500 బోనస్ ప్రకటించడంతో సగానికి కన్న ఎక్కువ శాతం సన్నాలు పెట్టారు.పంట కలుపు దశలో నీరు అందక పొట్ట దశలో చీడపీడలు ఆశిస్తే,కోత దశలో కారు మబ్బులు, చిరు జల్లులు వెంటాడడంతో వేసిన పంటలకు పెట్టుబడులైన వస్తాయో రావొని రైతుల ఆందోళనకు గురివుతున్నారు.రైతుల ధాన్యం విక్రయచడానికి ప్రభు త్వం ఇప్పటికే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము, డిసిఓ ఆధ్వర్యంలో 22 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నద్ధమ వుతున్నారు.

కేటీపీపీ నూతన సీఈకి సన్మానం



నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్(కేటీపీపీ)లో నూతనంగా చీఫ్ ఇంజినీర్‌గా బాధ్యతలు చేపట్టిన చిట్టప్రగడ శ్రీప్రకాష్‌ను శుక్రవారం మాదిగ విద్యుత్ ఉద్యోగులు సన్మానించారు. ఈ సందర్భంగా కేటీ పీపీలో మాదిగ విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను క్షు ణ్ణంగా వివరించారు. స్పందించిన సీఈ సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ విద్యుత్ ఉ ద్యోగులు నందిపాటి భాస్కర్(డివిజనల్ ఇంజనీర్), దండోర శ్రీను, చిలువేరు మల్లయ్య, ఇనుగాల కుమార్, మోరె రవి, సదానందం బొమ్మకంటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన గౌడ సంఘం నూతన కమిటీ



నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును గణపురం మండల కేంద్రంలోని గౌడ సంఘం నూతన కమిటీ సభ్యులు శుక్రవారం మర్యా దపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. గణపురంలో శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి కోసం సొంత నిధులతో రూ.20 లక్షలు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు మాదాసు రవిగౌడ్, ఉపాధ్యక్షుడు మండల రవికుమార్ కార్యవర్గ సభ్యులు పల్లె రమేష్, పల్లె సదయ్య, పోశాల రాజయ్య, రావుల అశోక్, అరెల్లి కుమార్‌గౌడ్, మొగిలిపాక శ్రీనివాసు, మాదాసు అర్జున్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్‌కు కృతజ్ఞతలు : సమ్మయ్య



నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కు మార్‌గౌడ్‌ను శు క్రవారం తెలంగాణ నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షులు, ఓబీసీ జిల్లా నాయకుడు విజయగిరి సమ్మయ్య నాయి హైద రాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేస్తు జీఓ-18 విడుదల చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. బీసీ కులగణన తెలంగాణ ప్రభుత్వం చేసిన తర్వాతనే స్థానిక సంస్థలో ఎన్నికల్లో బీసీలకు ఎక్కువ సీట్లు ఇచ్చేలా సహకరించాలని కోరారు. భూపాలపల్లి జిల్లాలో కాం గ్రెస్ పార్టీ ఓబీసీ నాయకులను గుర్తించి వివిధ స్థాయిలో ప్రభుత్వం ఇచ్చే నామినేట్ పోస్టులో ఎంపిక చేయాలన్నారు.

బస్టాండ్ నిర్మాణానికి చొరవ చూపాలి

సింగరేణి జీఎంకు పెద్దాపూర్ ఆటో యూనియన్ వినతి


నవతెలంగాణ-భూపాలపల్లి

బస్టాండ్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, బస్టాండ్ నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపాలని పెద్దాపూర్ ఆటో యూనియన్ నాయకులు కోరారు. శుక్రవారం భూపాలపల్లి సింగరేణి ఏరియా జీఎంను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద ఉన్న బస్టాండు శిథిలావస్థకు చేరుకోవడంతో, ప్రమాదం పొంచి ఉండడంతో కూల్చివేసినట్టు తెలిపారు. తిరిగి నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సింగరేణి ఆధ్వ ర్యంలో నిధులు కేటాయించి బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని కోరారు. జీఎంను కలిసిన వారిలో పెద్దాపూర్ ఆటో యూనియన్ నాయకులు దబ్బెట తిరుపతి, పెరుమాండ్ల రవి, రావుల రఘు, మంత్రి భాస్కర్, బొనగాని మొగిళి, యుండి బాబా, తాళ్ళపెల్లి సందీప్, గట్టు ప్రదీప్, గట్టు రమేష్ తదితరులు ఉన్నారు.

ఆర్టిజన్ కన్వర్షన్ సమస్య పరిష్కరించాలి

ఎమ్మెల్యేకు విద్యుత్ ఆర్టిజన్ జేఏసీ కన్వర్షన్ సాధన కమిటీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ ఆర్టిజన్ జేఏసీ కన్వర్షన్ సాధన కమిటీ జిల్లా చైర్మన్ తిప్పారపు రాజు, కన్వీనర్ మో త్కూరి కోటి అన్నారు. శుక్రవారం విద్యుత్ విద్యుత్ ఆర్టిజన్ జేఏసీ కన్వర్షన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును కలిసి ఆర్టిజన్స్ కన్వర్షన్‌పై వినతిపత్రం అందిం చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆర్టిజన్ కన్వర్షన్ సమస్యపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి కన్వర్షన్ పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేకు ఆర్టిజన్స్ జేఏసీ తరఫున కృ తజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ యాల్ల సు రేందర్‌రెడ్డి, ఎండీ అంకుషావలి, కోకన్వీనర్ కోసరి భాస్కర్, సట్ల రాజేందర్ మద్దెల కృష్ణమూర్తి, తదితర కార్మికులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం ధర్మరావుపేట శివారు జంగుపల్లి గ్రామానికి చెం దిన యువకుడు వేముల మనిప్రసాద్(20)శనివారం అర్ధరాత్రి మృతి చెందా డు. వెంకటాపురం మండల పరిధి పెద్దాపురం గ్రామ సమీపంలో ఇసుక టిప్పర్ అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనానికి ఢీకొట్టడంతో పేరాల వెంకటేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. వేముల మనిప్రసాద్(బన్ని), జక్కరాజు జ స్వంత్‌కు తీవ్ర గాయాలు కాగా వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలిం చారు. మనిప్రసాద్ పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్ ఎంజీఎంకు తరలించగా మృతి చెందాడు. కాగా జస్వంత్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. వీరంతా జంగుపల్లి గ్రామానికి చెందిన వారు. శు క్రవారం మనీ ప్రసాద్ అంత్యక్రియలు స్వగ్రామంలో జరిగాయి.

పంట రక్షణ అమర్చిన విద్యుత్ తీగ తగిలి రైతు మృతి



నవతెలంగాణ-మల్హర్‌రావు

అడవి పందులు పొలాన్ని నాశనం చెస్తున్నాయని, వాటి బెడద నుంచి వరి పంటను రక్షించుకోవడానికి రైతు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ తీగకు రైతు తగిలి విద్యుత్‌షాక్‌తు మృతిచెందిన సంఘటన మండలంలోని మల్లారం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు,కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... మల్లారం గ్రామానికి చెందిన రైతు యాధండ్ల గట్టయ్య(55) తన పొలం చుట్టూ అడవి పందుల బెడద నివారణకు విద్యుత్ తీగలు అమర్చాడు. మరుసటి రోజు తెల్లవారుజామున తీగను తీయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మధ్యాహ్నం అయిున ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వద్ద వెతికగా పొలంలో మృతిచెంది కనిపించారు. మృతుడి భార్య ఓదక్క ఫిర్యాదు మేరకు కేసు కొయ్యూర్ పోలీసులుదర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం.





భూపాలపల్లి అభివృద్ధిలో...

భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

దినం దినం పారిశ్రామిక ప్రాంతంగా దూసుకుపోతున్న భూపాలపల్లి అభివృ ద్ధిలో అధికారులు, ప్రజాపతినిధులే కాకుండా వ్యాపార వాణిజ్య సంస్థల యాజమా న్యాలు కూడా భాగస్వాములు కావాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆకాంక్షించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మైసమ్మ ఆలయం సమీపంలో సంపెల్లి రమ్యగోపాల్‌రావు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్ ప్రారంభానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుగ్రామంగా ఉన్న భూపాలపల్లి సింగరేణి, జెన్‌కో ఉండడంతోపాటు జిల్లా కేం ద్రంగా ఆవిర్భవించిందని చెప్పారు. దీంతో రవాణా, వాణిజ్యం, వ్యాపారం పెరు గుతుందన్నారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక హంగులతో కన్వెన్షన్ హాల్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడం అభినందనీ యమని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యేను ఫంక్షన్ హాల్ నిర్వాహకులు సంపెల్లి రమ్యగోపాల్‌రావు దంపతులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ టి రాజేశ్వర్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు, ఎస్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంప త్‌రావు, మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరునగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం లోని భూపాలపల్లి పట్టణ, రూరల్ మండలంతో పాటు గణపురం మండలంలోని పలు గ్రామాలకు చెందిన మొత్తం 52మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ. 36లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్య మన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజాప్రభుత్వం అనేక సం క్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు గుర్తుచేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క రికీ మానవతాదృక్పథంతో సీఎం రేవంత్‌రెడ్డి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తు న్నట్లు చెప్పారు. ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఈ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని చెప్పారు. బాధితులు అవ సరమైన సమయంలో సీఎం రిలీఫ్‌ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



అంకితభావంతో పనిచేసి

మన్ననలు పొందాలి

- నూతన పీఆర్ ఏఈఈలకు ఎమ్మెల్యే అభినందన

నవతెలంగాణ-భూపాలపల్లి

కొత్తగా పంచాయతీరాజ్ శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీం (ఏఈఈ)లుగా విధుల్లో చేరిన ఉద్యోగులు క్రమశిక్షణ, అంకితభావంతో పని చేసి ప్రజల మన్ననలు పొందాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణరావు సూచించారు. శుక్రవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొత్తగా విధుల్లో చేరిన ఏఈఈలు పుట్టపాక నిరంజన్, దొర్ల మానసరెడ్డి, గూడెపు వర్షిత, కట్ల అరుణ.. ఎమ్మెల్యేని కలిసి సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఏఈఈ లకు స్వీట్లు తినిపించి అభినందించారు. వారి వెంట అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ఉన్నారు.

ట్రెయినింగ్ కేంద్రాల ద్వారా శిక్షణా కార్యక్రమాలు

- ఉపాధి కల్పన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్

నవతెలంగాణ-భూపాలపల్లి



యువతకు ఉపాధి అవకాశాలు కల్పనే ధ్యేయంగా అడ్వాన్స్‌డ్ ట్రెనింగ్ కేం ద్రాల ద్వారా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఉపాధి కల్పనశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఉపాధి కల్పన శాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్యతో కలిసి అడ్వాన్స్‌డ్ ట్రెనింగ్ కేంద్రాల్లో అడ్మిషన్స్ ప్ర క్రియ నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్థానిక ఐడీఓసీ కార్యాలయం నుండి వీడియో కాన్ఫ రెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ మాట్లా డుతూ... నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పనకు ఏటీసీ కేంద్రాలు ఉపయోగపడతాయని అన్నారు. ఉపాధి కోర్సులను అధ్యయనం చేసి అడ్వాన్స్ కోర్సులను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ నెల 31వ తేదీ వరకు అడ్మిషన్లకు గడువు పెంచినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అధునాతన శిక్షణా కేంద్రాల్లో అడ్మిషన్ల ప్రక్రియ పర్యవేక్షణకు డీపీఓ, డీఆర్డీఓలను ప్రత్యేక నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. భూపాలపల్లిలో నిర్మిస్తున్న ఆధునిక శిక్షణా కేంద్రం నిర్మాణం బేస్‌మెంట్ స్థాయి లో ఉన్నదని తెలిపారు. కాటారంలో కేటాయించిన భూమి అనువుగా లేదని, నిర్మాణ వ్యయం పెరిగే అవకాశం ఉన్నదని, పనులు జరగడం లేదని అన్నారు. ప్రత్యామ్నయ భూమి కేటాయింపునకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిసెంబర్ 31వ తేదీ వరకు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పారిశ్రామిక ప్రాంతమైన ఈ జిల్లాకు అధునాతన శిక్షణ కేంద్రాల ద్వారా యువ తకు శిక్షణా కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని తెలిపారు. యువతకు వృ త్తిప రమైన అవకాశాలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో బహుళ సంస్థల్లో ఉపాధి కల్పనకు ప్రభుత్వం అధునాతన శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. 10వ తరగతి ఆపై విద్యార్హతలు ఉన్న విద్యార్థులకు అడ్మి షన్లు జరుగుతున్నట్లు తెలిపారు. దరఖాస్తులకు గడువు తేదీ ఈ నెల 31 వరకు పొడిగించినట్లు తెలిపారు. మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్టిసన్ యుసింగ్ అడ్వాన్స్ టూల్స్, బేసిక్ డిసైనర్ అండ్ వర్చ్యువల్ వెరిఫైర్ (మెకానికల్), అడ్వా న్స్ సిఎన్సి మేషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ వంటి ఆరు అ ధునాతన కోర్సులకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపారు. https:/iti.telangana.gov.in ఆన్లైన్‌లో దరఖాస్తు చేయాలని సూచించారు. పూర్తి వివరాలకు 8985100563లో సంప్రదించొచ్చని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడ్వాన్స్‌డ్ ట్రెనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ జామ్‌నాయక్ పాల్గొన్నారు.



వెబ్‌సైట్‌లో పొందుపర్చాలి

- టీజీపీఎస్‌సీ చైర్మెన్ మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు ఎంపిక చేసిన కేంద్రాల వివరాలు వెబ్‌సైట్‌లో పొందుపర్చాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్‌సీ) చైర్మన్ మహేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ టీజీపీఎస్‌సీ కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక ఐడీఓసీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మెన్ గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు సంబంధించి వివిధ అంశాలను చర్చించారు. జిల్లాస్థాయిలో కేంద్రాల ఏర్పాట్లు, సెక్యూరిటీ, పరీక్షా విధానం, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం వంటి విషయాలపై పలు సూచలు చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో 17 ప రీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరీక్షా పేపర్లు భద్రపరచేం దుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరీక్ష నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఏఎస్పీ బోనాల కిషన్, ఆపరేషన్స్ డీఎస్పీ నారా యణ, పరీక్ష పర్యవేక్షణ కో-ఆర్డినేటర్ వెంకన్న, అదనపు కో-ఆర్డినేటర్ అనిల్ కుమార్, కలెక్టరేట్ ఏఓ ఖాజా మోహినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

పశువులకు 'టీకాలు' తప్పనిసరి

- జిల్లా పశు వైద్యాధికారి కుమారస్వామి



నవతెలంగాణ-గణపురం

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా పశు వైద్యాధికారి కుమారస్వామి సూచించారు. గణపురం మండల కేంద్రంలోని పశువుల ఆస్పత్రిని శుక్రవారం జిల్లా పశు వైద్యాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కుమారస్వామి తనిఖీ చేశారు. పశువుల ఆస్పత్రిలో రికార్డులు అటెండెన్స్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పశువులకు గాలికుంటు ని వారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజుల పాటు అన్ని గ్రామాల్లో ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేస్తారని, అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ భాస్కర్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గోపాల కృష్ణమూర్తి, బీఏఎస్ డాక్టర్ శ్రీకాంత్. పంచాయతీ కార్యదర్శి విజేందర్, వీఏ నెహ్రూనాయక్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే రోజుగార్ దివాస్

- మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కుమారస్వామి

నవతెలంగాణ-గణపురం



ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించేందుకే రోజ్ గార్ దివాస్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు మండ స్పెషల్ ఆఫీసర్ జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ కుమారస్వామి అన్నారు. శు క్రవారం మండల కేంద్రంలోని గ్రామ పం చాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి విజేందర్ అధ్యక్షతన రోజ్ గార్ దివాస్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్‌తో పాటు ఎంపీడీవో ఎల్ భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఉపాధి హామీ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించేందుకు ఇప్పటినుండే పనులు పర్యవేక్షించి పనులను గుర్తించాలన్నారు. గ్రామాల్లో పశువులకు తాగునీరు కోసం నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని, పశు వుల షెడ్లు కూడా రైతులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో ఇన్‌చార్జి ఏపీవో రాజు, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రావణ్ కుమార్, రాజశ్రీ, నవ్య, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

వస్తువులు ధ్వంసం చేసిన కేసులో ఐదుగురి రిమాండ్ : ఎస్సై రేఖ అశోక్

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం బుద్దారం గ్రామానికి చెందిన గంధం కుమా రస్వామి, పరమేష్‌లకు చెందిన ఇండ్లలో వస్తువులు ధ్వంసం చేసిన కేసులో శుక్రవారం ఐదుగురిని రిమాండ్ చేసినట్లు ఎస్సై రేఖఅశోక్ తెలిపారు. తండ్రి సంపాదించిన ఆస్తి పంపకాల్లో మొదటి భార్య రెండో భార్య కుమారుల ముగ్గురికి సమానంగా ఇవ్వలేదని, మొదటి భార్య పిల్లల్లకు, రెండవ భార్య కొడుక్కు భూమి పంపకాల విషయంలో కొంత కాలంగా గొడవలు జరు గుతున్నట్లు తెలిపారు. భూమి గొడవలు మనసులో పెట్టుకొని కుమారస్వామి పరమేష్‌ల ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించి ఇంటి సామన్లు మొత్తం కర్ర లతో ధ్వసం చేశాడన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు గంధం నాగరాజు, మంజీల దేవేంద్ర, మంజేల రవి, వల్లెపు హరీష్, అలకుంట సురేశ్‌పై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.



పారదర్శకంగా క్వార్టర్ల కౌన్సిలింగ్

- పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి

నవతెలంగాణ -కోల్ బెల్ట్

భూపాలపల్లి ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్ల కౌన్సిలింగ్ పారదర్శకంగా నిర్వహించినట్లు ఏరియా అధికార ప్రతినిధి, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి శుక్రవారం తెలిపారు. ఖాళీగా ఉన్న 169 క్వార్టర్లకు గాను 623 మంది దరఖాస్తు చేసుకోగా 237మంది హాజరై 135 మంది మా త్రమే క్వార్ట ర్లు ఎంపిక చేసుకున్నారని, మిగతా ఉద్యోగులు ఆసక్తి చూపలేదని తెలిపారు. ఏరియాలో సింగరేణి అధికారులు, ఉద్యోగులు 5,409 ఉండగా 4, 557 క్వార్టర్లు, సుభాష్ కాలనీ, కృష్ణ కాలనీ ప్లాట్లు కలుపుకొని సుమారు 90శాతం నివాస సౌకర్యం ఉందని పేర్కొన్నారు. ఆయనవెంట హౌస్ అలాట్మెంట్ కమిటీ సభ్యులు కవీంద్ర(ఎస్ఓ టు జీఎం), రవికుమార్ డిజిఎం (సివిల్), డివై పిఎంలు క్రాంతికుమార్, రాజు, ఏరియా సెక్యూరిటీ అధికారి మురళీమోహన్, ఏఐటీయూసీ నాయకులు మోట పలుకుల రమేష్, ఐఎన్టీయూసీ నాయకులు జోగబుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపలు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని రాపల్లికోట గ్రామంలో శుక్రవారం జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేపల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. జిల్లా మత్స్య డైరెక్టర్ జంగిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాపల్లి కోట పల్లె చెరువులో చేపలు పోశారు. సుమారు 50,000 చేపలు మొదటిగా విడతగా పంపిణీ చేసినట్టు జిల్లా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గుల చంద్రయ్య, మండల నాయకులు బొగ్గుల తిరుపతి, ఆ సంఘం నాయకులు అట్టెం రాజు, వేల్పుల సమ్మయ్య, ఓలపు చక్రవర్తి, బొగ్గుల రామయ్య, అక్కినేని శ్రీనివాస్,బల్ల పోచయ్య, కాంగ్రెస్ నాయకుడు కళ్లగట్టయ్య ముక్కెర రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రాళ్ల కుంట చెరువులో....

మహదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామపంచాయతీ పరిధి రాళ్ల కుంట చెరువులో రాష్ట్ర ప్రభుత్వం 24 వేల చేప పిల్లలను మంజూరు చేయగా శుక్రవారం కుదురుపల్లి గ్రామ నాయకులు చల్ల సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో చెరువులో వదిలారు. గ్రామంలో చేపల వృత్తి వారు ఎవరు లేకపోవడంతో చేపలు పట్టు కునేందుకు గ్రామంలోని ప్రతి ఒక్కరికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొ న్నారు. కారోబార్ జి రాజబాబు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలు ప్రకటించాలి : ఎస్టీయూటీఎస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

పెండింగ్లో ఉన్న డీఏలను ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని స్టేట్ టీచర్ యూనియన్ (ఎస్టియుటిఎస్) భూపాలపల్లి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ రమేష్‌నాయక్, ఆర్ గణేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 2022 నుంచి ఇప్పటివరకు రావాల్సిన ఐదు సంవత్సరాల డీఏలలో నాలుగు డీఏలను ఈనెల 23న నిర్వహించే కేబినెట్ సమావేశంలో ప్రకటిం చాలని, ఇప్పటికే ఉద్యోగులు చాలా నష్టపోయారని వాపోయారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఎన్నికల్లో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గౌతమ్ మోడల్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-జనగామ

విద్యార్థుల వద్దఅధిక ఫీజులువసూలు చేస్తున్న గౌతమ్‌మోడల్ స్కూల్ యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ, పొదల లవకుమార్‌లు డిమాండ్ చేసారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఈవో రాముకు వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా సుమ మాట్లాడుతూ 2009 విద్య హక్కు చట్టానికి విరుద్ధంగా విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తు విద్యార్థులను ఇబ్బందులకి గురిచేస్తున్న గౌతమ్ మోడల్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. విద్యార్థులకు వారి తల్లి తండ్రులకు అర్థంకాని ఐఐటీ, మోడల్, ఒలంపియాడ్, ఈ-టెక్నో అనే పేర్లతో జీవో నెం-1కి వ్యతిరేకంగా ఫిజులు వసులు చేయడం సరియైన చర్య కాదన్నారు. విద్యాహక్కు చట్టాన్ని పక్కడబందిగా అమలు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేయడం వాళ్ళ ప్రైవేట్ స్కూళ్లపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు విచ్చల విడిగా ఫిజులు వాసులు చేస్తున్నారన్నారు. తద్వారా పేద,మధ్య తరగతి విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారిందన్నారు. ఇప్పటికైనా ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని కోరారు. విద్యాహక్కుచట్టాన్ని అమలు చేయని గౌతమ్ మోడల్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు.

విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా ప్రతి విద్యార్థికి ఎంత ఫిజు అనేది పట్టిక లేకుండా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. అధిక ఫిజులు వసులు చేస్తున్న గౌతమ్ మోడీల్‌స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పొదల లవకుమార్, కార్యకర్తలు ఆర్య, రాజేష్, శ్రీనాథ్, కీర్తన, వినయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌టీ లైన్ ఏర్పాటు చేయాలి సీపీఐ(ఎం)



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామంలో 9వ వార్డులోని ఎల్‌టి లైన్ ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం)గ్రామ కార్యదర్శి వడ్ల కొండ సుధాకర్ డిమాండ్ చేశా రు. శుక్రవారం మండల కేంద్రం లోని సీపీఐ(ఎం) నేతలు, కాలనీ వాసులు విద్యుత్ ఏఈ విశ్వా హితికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని తమ్మడపల్లి(జి)లో 9వ వార్డు కాలనీలో వేల్పుల సోమయ్య వయా రాములు ఇంటి నుండి కొంతం ఎల్లయ్య ఇంటి వరకు ఎల్ టి లైన్ ఏర్పాటు చేయాలని విద్యుత్ ఏఈకి వినతిపత్రం అందజేసి సమస్యను వివరించారు.గత కొన్నేళ్లుగా కాలనీలో ఎల్‌టి లైన్ లేకపోవడంతో ఇండ్లలకు విద్యుత్తు సరఫరా సరిగా లేక తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ ఏఈ, డీఈలు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో విద్యుత్ శాఖ కార్యాలయం ఎ దుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కాలనీవాసులతో కలిసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండి.షబా నా, నక్క యాకయ్య, వేల్పుల పెద్దరాములు, రాపర్తి రజిత, శంషుద్దీన్, కొంతం ఎల్లయ్య, గుర్రపు సోమయ్య, గుర్ర ప్రభాకర్, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా మహాసభలను జయప్రదం చేయండి

- జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇర్రి అహల్య, ఎండి.షబానా



నవతెలంగాణ-జనగామ

ఈనెల 21న కొత్తగూడెంలో నిర్వహించు ఐద్వా రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని యండి ఆ సంఘం జనగామ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇర్రి అహల్య, ఎండి షబానాలు పిలుపునిచ్చారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా నాల్గవ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను జనగామ జిల్లా కమిటీ స్థానిక ఆఫీసులో విడుదల చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా నాలుగవ రాష్ట్ర మహాసభలు ఈనెల 21, 22, 23 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 21న కొత్తగూడెంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఈబహిరంగ సభకు జాతీయ నాయకురాలు మాజీ రాజ్యసభ సభ్యురాలు బృందాకరత్ హాజరవుతున్నారన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు భద్రత భరోసా లేకుండా పోయిందని స్త్రీలపై హింస జీవితంలో అంతర్భాగమైందన్నారు. మహిళలు పోరాడి అనేక చట్టాలు సాధించుకున్నప్పటికీ వాటిని అమలు చేయడంలో ప్ర భుత్వాలు విఫలమైన్నారు. హత్యలు అత్యాచారాలు చేసిన వారిపై కఠినమైన చర్యలు వెంటనే తీసుకోకుండా ఏళ్ల తరబడి కేసులు పరిష్కారం కాకుండా రాజకీయ నాయకుల అండతో బాధితులకు న్యాయం అన్యాయం జరుగుతుందన్నారు. స్త్రీల హక్కుల కోసం ఐద్వా నిర్విరామ కృషిచేస్తూ మహిళా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ మహాసభలలో సరికొత్త రూపాలలో మహిళలపై పెరుగుతున్న హింసను ముందుకు వస్తున్న సవాల్ స్వీకరించి మహిళా ఉద్యమం రెట్టింపు శక్తితో బలమైన ఉద్యమం నిర్మించడం కోసం భవిష్యత్ కర్తవ్యాన్ని ముందుకు తీసుకుపోయేందుకు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి మోకు భవాని, జనగామ పట్టణ కార్యదర్శి పందిళ్ళ కళ్యాణి, అధ్యక్షురాలు బండ రమాదేవి, జిల్లా కమిటీ సభ్యురాలు ఎర్ర అనిత, ఎండి.గౌస్య, కొండ వరలక్ష్మి, ఎండి.నాజియా తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలోని పెంచికల పేట గ్రామానికి చెందిన మందపెల్లి చిరంజీవి ఇటీవల ప్రమాదవశాత్తు బండి పై నుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులో ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందగా మతుని కుటుంబాన్ని స్థానిక గ్రామ పెద్దలు అతని స్నేహితులు కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.80 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కోరే రమేష్, మందపెల్లి సంజీవయ్య, మందపెల్లి రవీందర్, కుండే కృష్ణంరాజు, జిల్లపెల్లి సుధాకర్,న్యాతి రవి,బిట్ల వీరస్వామి, బూరుగు రవి, మంగ చిన్న కొమురయ్య, ఇలసాగరపు రత్నాకర్, రహీం పాషా, కరెంట్ షాప్ చందర్, జిల్లాపెల్లీ రఘు, తోటకుమార్, కంది కిషన్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

- వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ లావణ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో శివసాయి కాటన్ ఇండస్ట్రీ ప్రొప్రైటర్ మనోహర్ ఆధ్వర్యంలో భారత పత్తి సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగామార్కెట్ కార్యదర్శి జన్ను భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 12శాతం కంటే మించి తేమ ఉన్న పత్తిని కొనుగోలు చేయరని అన్నారు. నాణ్యమైన పత్తిని రైతులు తీసుకువచ్చి మద్దతు ధర రూ. 7521లను పొందాలని అన్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధరను కేవలం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో లభిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కేశిరెడ్డి లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షుడు శిరీష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

నెలరోజుల్లో ఎస్సీ, ఎస్టీ పెండింగ్ కేసులన్నీ పరిష్కరించాలి

- చట్టాలను ఖచ్చితంగా అమలు చేయాలి
- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-జనగామ

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కేసులు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో ల్యాండ్, అట్రాసిటీ సమస్యలపైన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఎస్సీ సంక్షేమ,ఎస్సీకార్పొరేషన్, రెవెన్యూ, పోలీస్, ట్రైబల్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ పెండింగ్ ఉన్న ల్యాండ్, అట్రాసిటీస్ కేసులన్నీ నెలరోజుల్లో పరిష్కారం అయ్యే దిశగా కృషి చేయాలన్నారు. స్పెషల్ డ్రైవ్‌పెట్టుకొని పెండింగ్ కేసులు లేకుండా వివిధ శాఖల అధికారులు కసరత్తు చేయాలన్నారు. జిల్లాలో మానిటరింగ్ సమావేశాలు విధిగా నిర్వహించాలన్నారు. మొక్కుబడిగా కాకుండా ప్రతి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలుకు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలనలో ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని అమలు చేయాలన్నారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ చట్టాలను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరికి చట్టంమీద భయం, భారత రాజ్యాంగంపట్ల అందరం గౌరవం కలిగి ఉండాలన్నారు. యాక్షన్‌ప్లాన్ ప్రకారంగా సివిల్‌రైట్స్ డేని మొక్కుబడిగా కాకుండా గ్రామసెంటర్‌లో సమావేశం ఏర్పాటు చేసి చట్టాలపై ప్రజలకి అవగాహన కల్పిస్తూ చైతన్య పరచాలన్నారు. విజిలెన్స్, మానటరింగ్ కమిటీ సమావేశాన్ని తప్పనిసరిగా ప్రతీ 3 నెలలకి ఒకసారి పెట్టాలన్నారు. ఎస్సీ,ఎస్టీలపైసమాన గౌరవం కలిగిఉండాలన్నారు.

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఎస్సీ,ఎస్టీ ప్రజల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం అలాగే వారి సమస్యలను పరిష్కరించేందుకు జిల్లాయంత్రాంగం కృషిచేస్తోందన్నా రు. జిల్లాలో మొత్తం 3నియోజకవర్గాలు ఉండగా పాలకుర్తి నియోజకవర్గంలో ఎస్సీ జనాభా18శాతం, ఎస్టీ జనాభా 22 శాతం, జనగాం నియోజకవర్గంలో ఎస్సీ 19శాతం,ఎస్టీ 8శాతం, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఎస్సీ లు 25శాతం ఉండగా ఎస్టీలు 8శాతం జనాభా ఉన్నారన్నారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల కి సంబందించిన పేమెంట్‌విషయంలో ఎలాంటి ఆలస్యం లేకుండా కేసులకు సంబందించిన ఫైల్ లకు టోకెన్ జనరేట్ చేసి పేమెంట్ చెల్లింపు కోసం ప్రత్యేకంగా ప్రణాళిక పెట్టుకున్నామన్నారు. నిర్దేశిత సమయంలో విజిలెన్స్, మానటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహిస్తూ ఎస్సీ, ఎస్టీ సమస్యలని చర్చించి వాటి పరిష్కార దిశగా వివిధశాఖల అధికారులు కృషి చేస్తున్నారన్నారు. ప్రతీనెల చివరివారం అన్ని మండలాల్లో సివిల్ రైట్స్ డేని నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ చట్టాల పైన ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. భారతీయ న్యాయ సంహిత ప్రకారంగా కేసులకు సంబందించిన బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

ఈ సమావేశంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, రేణికుంట్ల ప్రవీణ్, లక్ష్మి నారాయణ, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి విక్రమ్, ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారిని మాధవిలత, డిటిడివో ప్రేమకళ, ఏసీపీలు, అన్ని మండలాల తహసీల్దార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యతో పాటు కళలు కూడా ముఖ్యమే

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



నవతెలంగాణ-జనగామ

విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించే విద్యతోపాటు కళలు కూడా అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. జిల్లా కేంద్రంలోని ఏకశిలా ఉపాధ్యాయ విద్యా కళాశాలలో జిల్లాస్థాయి కళా ఉత్సవ్ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి రాముతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న సజనాత్మకతను వెలికి తీసేందుకు కళాఉత్సవ్ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యతోపాటు సహపాఠ్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటేనే భవిష్యత్తులో అనేక రకాల అవకాశాలు లభిస్తాయని ఈ సందర్భంగా విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో స్టేజ్ భయం పోయి పోటీతత్వం పెరుగుతుందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు కళల్లో రాణించడం, కమ్యూనికేషన్ స్కిల్స్‌ని పెంపొందించుకోవడం కూడా చాలాముఖ్యమన్నారు. విద్యార్థి దశ చాలా ప్రాధాన్యతతో కూడుకున్నదని,తమ కళలను, సృజనత్మక తను ప్రదర్శిం చేందుకు విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు మంచి వేదిక అని తెలిపారు. ఈ సందర్భంగా డిఇఒ రాము మాట్లాడుతూ గాత్ర సంగీతం, వాయిద్య సంగీతం, నృత్యం, థియేటర్, విజువల్ ఆర్ట్స్, సాంప్రదాయక కథ చెప్పడం తదితర విభాగాల్లో మండల స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన వారు జిల్లా స్థాయిలో పాల్గొంటారని తెలిపారు. అలాగే జిల్లా స్థాయి విజేతలు అయిన విద్యార్థులు రాష్ట్రస్థాయి హైదరాబాద్‌లో నవంబర్ 1,2 తేదీల్లో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ బి.శ్రీనివాస్, డిసిఇబి కార్యదర్శి చంద్రభాను, న్యాయ నిర్ణేతలుగా మల్లికార్జున్, వీరంజని, డిసిఇబి సహాయ కార్యదర్శి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేయాలి

నవతెలంగాణ-నర్మెట్ట

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టీపీటీఎఫ్ నర్మెట్ట మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని హన్మంతాపూర్, కన్నెబోయిన గూడెం, వెల్దండ, అమ్మాపూర్, గండిరామారం, ఆగాపేట పాఠశాలలు సందర్శించి కొత్తగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులను కలిసి అభినందనలు తెలిపి టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమన్ని శుక్రవారము నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎన్.రాజులు కొత్తగా విధులలో చేరిన ఉపాధ్యాయులను అభినందించి అందరూ నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలను అభివద్ధి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందిస్తూ, నాణ్యతా ప్రమాణాల పెంపుకు కషి చేయాలని అన్నారు.ప్రాథమిక స్థాయిలో ఇది తరగతికి ఒక ఉపాధ్యాయుడు , ప్రతి తరగతి ఒక గది, ప్రతి పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడు, బోధనేతర సిబ్బంది ఉండే విధంగా స్టాఫ్ ప్యాటర్న్ రూపొందించి అమలు చేయాలని తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. జిల్లా కార్యదర్శి కొయ్యాడ శ్రీరాములు మాట్లాడుతూ అనేక నెలలుగా ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్నమెడికల్ రీ ఎంబర్స్ మెంట్, సరెండర్ లీవు, టియస్ జీఎల్ఐ, బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీరాములు, జిల్లా కౌన్సిలర్ దుడల రమేష్ , మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.కనకయ్య, బి.శ్రీనివాస్, కార్యదర్శులు మోసిన్, నరహరి, తిరుమల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యతోపాటు శారీర వికాసానికి క్రీడలు ఎంతో అవసరం

జిల్లా స్థాయి క్రీడాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-జనగామ

విద్యతో పాటు శారీరక వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగాం జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 68వ జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అడిషనల్ కలెక్టర్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ పింకేశ్ కుమార్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ జనగాం జిల్లా నుండి క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాపోటీల్లో పాల్గొని విజయం సాధించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. ఇందుకుగాను మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడ్జెట్‌లో మొదటిసారిగా రూ.380 కోట్లు కేటాయించారని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో క్రీడ ప్రాంగణాలు ఉన్నాయని, వాటిని అభివద్ధి చేసి గ్రామాలలో ఉన్న క్రీడా కారులను గుర్తించాల్సిన బాధ్యత ప్రతి వ్యాయమ ఉపాధ్యాయునిపై ఉందన్నారు.

2028లో జరిగే ఒలంపిక్స్ కు అందరూ సన్నద్ధం కావాలని ఎంఎల్‌ఏ క్రీడాకారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికీ విద్యతో పాటు శారీరక వికాసం కోసం క్రీడలు చాలా అవసరం అన్నారు. మండల స్థాయిలో విజయం సాధించి, జిల్లా స్థా యికి వచ్చిన ప్రతి క్రీడాకారుడిలో ప్రతిభ ఉన్నట్లేనని, జిల్లా స్థాయిలో ఓడినంత మాత్రాన భాధ పడవద్దని, ఓటమి గెలుపుకు నాందిగా తీసుకోవాలని క్రీడాకారులకు సూచించారు.

శుక్రవారం బాలురలకు, శనివారం బాలికలకి క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఎంఎల్‌ఏ, అడిషనల్ కలెక్టర్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ పింకేశ్‌కుమార్‌లు వాలీబాల్ క్రీడలని ఆడి క్రీడాకారులలో ఉత్సాహం నింపారు. ఈ క్రీడల్లో జనగామ జిల్లాలోని ప్రతి మండలం నుండి 72 మంది బాలురు 72 మంది బాలికలు మొత్తము 144 మంది పాల్గొన్నారు. జిల్లాస్థాయిలో సెలెక్ట్ అయిన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొననున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము, జిల్లా విద్యాశాఖ డిసిఇబి సెక్రెటరీ చంద్రభాను, జిల్లా యువజన, క్రీడాధికారి వెంకట్ రెడ్డి, జోనల్ స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ త్రి శ్రీనివాస్, డిసిఇబి సహాయ కార్యదర్శి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

పెట్రోలు పోసుకొని యువకుడి ఆత్మహత్య యత్నం









- కాపాడేందుకు యత్నించిన ఎస్సై, హెడ్ కానిస్టేబుల్‌కు గాయాలు
- పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఘటన
- భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం
- మెరుగైన చికిత్స కోసం ఎంజీఎం కు తరలింపు
- బాధ్యులపై చర్యలు తీసుకుంటాం : ఏసీపీ
- ఎస్ఐని సస్పెండ్ చేసి బాధ్యులను శిక్షించాలని ధర్నా

నవతెలంగాణ-పాలకుర్తి

పెట్రోలు పోసుకొని గిరిజన యువకుడు ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం జనగామ జిల్లా పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పాలకుర్తి మండలంలోని కొండాపురం గ్రామ శివారు మేకల తండాకు చెందిన లాకావత్ శ్రీనివాస్ ఈ ఏడాది మార్చిలో నర్సింగాపురం తండా గ్రామపంచాయతీకి చెందిన భూక్యా భాను, శాంతి దంపతుల కుమార్తె సరోజన అలియాస్ రాధికను వివాహం చేసుకున్నాడు. వివాహమైన 8 నెలల్లో నిత్యం భార్యాభర్తల మధ్యగొడవలు జరిగేవి. ఆయా గ్రామాల పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలను పరిష్కారం చేసుకున్నారు. గత రెండు నెలలుగా భార్య రాధిక కాపురానికి రావడంలేదని స్థానికులు తెలిపారు. ఈనెల 16న రాధిక తల్లిదండ్రులు రాధికను జనగామలో ఎంసీహెచ్ ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్య పరీక్షలు చేయించారు. సరోజన అలియాస్ రాధిక భర్త శ్రీనును జనగామకు రావాలని ఫోన్ చేయడంతో ఆసుపత్రికి వెళ్లిన శ్రీను భార్యను ఆసుపత్రిలోనే కొట్టడంతో రాధికతో పాటు ఆమె తల్లిదండ్రులు 100 సమాచారం ఇచ్చారనితెలిపారు. వెంటనే జనగామ పోలీసులు శ్రీనును అదుపులోకి తీసుకున్నారన్నారు. భార్య కాపురానికి రావడం లేదని శ్రీను ఆవేదన చెందారు. 16న శ్రీనుపై పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో రాధిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. శ్రీనును విచారించేందుకు పాలకుర్తి పోలీస్ స్టేషన్‌కు పోలీసులు పిలిపించడంతో రాధిక తల్లిదండ్రులతో పాటు ఆమె బంధువులు విచక్షణారహితంగా కొడుతూ పోలీస్ స్టేషన్ లోపలికి తీసుకువెళ్లారని శ్రీను బంధువులు తెలిపారు. అత్త, మామలు, భార్య బంధువులు కొట్టారని పోలీసులను ఆశ్రయించినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. తనను కొట్టిన వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పాటు పోలీస్‌స్టేషన్లో తనకు న్యాయం జరగదని ఆవేదనతో ఒంటిపై పోలీస్‌స్టేషన్‌లోనే పెట్రోల్ పోసుకున్న శ్రీనును కాపాడేందుకు యత్నించిన ఎస్సై మోడం సాయి ప్రసన్న కుమార్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్‌లకు గాయాలయ్యాయి. పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీనుతో పాటు ఎస్సై, హెడ్ కానిస్టేబుల్‌కు ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. రాధిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు శ్రీనును విచారించేందుకు పోలీస్ స్టేషన్ కు పిలిపించడంతో శ్రీను పోలీసుల అనుమతి లేకుండా పెట్రోలుకోసం బయటికి ఎలా వెళ్లాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. పోలీస్ స్టేషన్లో సరిపడా సిబ్బంది లేకపోవడం నిఘా వైఫల్యం జరుగుతుందని విమర్శలు తలెత్తుతున్నాయి. అత్తమామలతో పాటు భార్య బంధువులు పోలీస్ స్టేషన్ బయట, పోలీస్ స్టేషన్లో కొట్టినందుకే మనస్థాపానికి గురైన శ్రీను పెట్రోలు పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు శ్రీను బంధువులు తెలిపారు. బాధితులను విచారించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిన పోలీసులు అంటీముట్టనట్లుగా వ్యవహరించడంతో ఆత్మహత్యయత్నానికి పాల్పడే సంఘటనలు తలెత్తుతున్నాయని శ్రీను బంధువులు ఆరోపించారు.

పోలీస్‌స్టేషన్లో ఆత్మహత్యయత్నానికి పాల్పడిన శ్రీను 60శాతం, ఎస్ఐ సాయి ప్రసన్నకుమార్ 7శాతం, హెడ్ కానిస్టేబుల్ రవీందర్‌కు 5 శాతం గాయాలయ్యాయని సీఐ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు.

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం : ఏసీపీ నర్సయ్య, వర్ధన్నపేట

ఆత్మహత్యయత్నానికి పాల్పడిన శ్రీనును అకారణంగా కొట్టిన అత్తమామలతో పాటు భార్య బంధువులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో ఆత్మహత్యయత్నానికి పాల్పడిన శ్రీనును కాపాడేందుకు యత్నించిన ఎస్సై సాయి ప్రసన్న కుమార్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్‌లకు గాయాలయ్యాయని తెలిపారు. శ్రీను, రాధికలు ఒకరిపై ఒకరు పోలీస్ షన్లో ఫిర్యాదు చేసుకున్నారని వివరించారు.

ఎస్సైని సస్పెండ్ చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా

సాక్షాత్తు పాలకుర్తి పోలీస్ స్టేషన్లో ఆత్మహత్యయత్నానికి పాల్పడిన గిరిజన యువకుడు లాకావతు శ్రీను కు పోలీసులు న్యాయం చేయకపోవడంతో ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడని, పోలీస్ ఉన్నతాధికారులు న్యాయ విచారణ జరిపి ఎస్ఐని వెంటనే సస్పెండ్ చేసి కఠినంగా శిక్షించాలని ఎల్‌హెచ్‌పీఎస్ ఆ ధ్వర్యంలో పోలీస్ స్టేషన్ గేటు ముందు నాయకులు జరుపుల బాలు నాయక్. బా నోతు మహేందర్, లావుడియా దేవేందర్, లాకావత్ నరహరి, లాకావద్దు మురహరిల ఆధ్వర్యంలో శ్రీను కుటుంబ సభ్యులు, బంధువులు, తండావాసులు బైఠా యించి ధర్నా చేశారు. పోలీస్ స్టేషన్ ముందు, పోలీస్ స్టేషన్ ఆవరణలో శ్రీను భార్య బంధువులు విచక్షణారహితంగా కొట్టినప్పటికీ పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవ హరించారని, బాధ్యులపై చర్యలు చేపట్టలేదని విమర్శించారు.

ఆందోళన విరమించిన తండావాసులు

విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం : డీసీపీ రాజమహేంద్రనాయక్





పాలకుర్తి పోలీస్‌స్టేషన్ గిరిజన యువకుడు పెట్రోలు పోసుకున ఆత్మహత్యయత్నానికి పాల్పడడంతో జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ పాలకుర్తి పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం రాత్రి సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తండావాసులతో సమావేశమైన డీసీపీ ఆత్మహత్యయత్నానికి జరిగిన సంఘటన గురించి ఆరాతీశారు. ఆందోళన విరమించాలని సూచించడంతో తండావాసులు ఆందోళనను విరమించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ పాలకుర్తి పోలీస్‌స్టేషన్లో యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటనపై విచారణ జరిపిచర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన శ్రీనుపై దాడికి పాల్పడిన గుగులోతు హుస్సేన్, మంగ్రి, భూక్య మహేష్, భూక్య వినోద్, భూక్య చిక్కిలపై కేసు నమోదు చేశామని తెలిపారు. క్షణికా వేషాలతో ఆత్మహత్యయత్నాలకు పాల్పడరాదని, సున్నితమైన విషయాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఎస్ఐని సస్పెండ్ చేయాలని ఆందోళనకారులు చేసిన డిమాండ్‌ను స్పందించిన డీసీపీ విచారణచేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శనివారం అక్టోబర్ 19, 2024 www.navatelangana.com

ఇందిరమ్మ గ్రామ కమిటీలను పారదర్శకంగా వేయాలి

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత..

నవతెలంగాణ-తొర్రూరు



ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ కమిటీలను ప్రజల భాగస్వామ్యంతో గ్రామసభలు ఏర్పాటు చేసి కమిటీలు వేయాలని ఆదిశగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని తొర్రూరు పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జడ్పీటీసీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్‌తో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలను పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో తొర్రూరు పట్టణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, తొర్రూర్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, కౌన్సిలర్ శంకర్, మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎస్కే.అంకుష్ పార్టీ సీనియర్ నాయకులు తమ్మెర వీరభద్రరావు, సొసైటీ డైరెక్టర్ జనార్ధన్ రాజు, నాయకులు ధరావత్ బాలు, లేగల వెంకట్‌రెడ్డి, రాయిశెట్టి వెంకన్న, గుగులోతు రమేష్ మహంకాళి భూపతి, పెద్దబోయిన రామ్మూర్తి, బానోత్ రాజ్‌కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు దేవేందర్‌రావు బోలగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలు అమలు చేయాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మహబూబాబాద్



ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. శుక్రవారం పాత కలెక్టర్ ఆఫీస్ ఏరియా కాలనీ శాఖ సమావేశం గాడిపెల్లి సురేష్ అధ్యక్షతన నిర్వహించగా సమావేశానికి కాలనీ నిర్మాణ బాధ్యులు, పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరికుంట్ల నాగన్న హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో గత బీఆర్ ఎస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి అవన్నీ తుంగలో తొక్కి నెరవేర్చకుండా ఎంతో అక్రమాలకు పాల్పడి ప్రజల వ్యతిరేకతకు గురై అధికారం కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వన్ని ప్రజలు అధికారంలో తెచ్చారు కాబట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని ఇచ్చిన హామీలను నెరవే ర్చాలని కోరారు. ఈసమావేశంలో శాఖ కార్యదర్శి భూక్యా రాజేష్, సభ్యులు యాకంబరం, నాగేష్, సత్యనారాయణ, రవి, వెంకటేష్, రమేష్, లింగ, హట్య, బాబురావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు..

నున్న నారాయణ స్ఫూర్తితో ఉద్యమించాలి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాజమౌళి

నవతెలంగాణ-మహబూబాబాద్



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నున్న నారాయణ స్ఫూర్తితో ఉద్యమించాలని భూ పోరాటాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి కోరారు. శుక్రవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నున్న నారాయణ నగర్ కాలనీలో నున్న నారాయణ 8వ వర్ధంతి పంజాల ఉపేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి పాల్గొని ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి మాట్లాడుతూ కష్టజీవుల సమస్యలు పరిష్కారమైనప్పుడే నిజమైన నివాళి అన్నారు ఆయన స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ఆఫీస్ సెక్రటరీ మచ్చ వెంకన్న, ముస్తఫా, బుల్లెద్దు మధు, రహీం, బొజ్జ మంగమ్మ, ముల్కు భాగ్యమ్మ, జంపాల వెంకటమ్మ, ఊడుగుల మంగమ్మ, గాడి పెళ్లి రామతార, కొమ్ము ఐలమ్మ, ధర్మయ్య, ప్రసాద్, మాదాసు రాము, వెంకటాచారి, పూర్ణాచారి, తదితరులు పాల్గొన్నారు.

నున్న నారాయణ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

సీపీఐ(ఎం) నాయకులు నల్లపు సుధాకర్

నవతెలంగాణ-కురవి



మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ ఆఫీసులో కామ్రేడ్ నున్న నారాయణ 8వ వర్ధంతి కట్ల కృష్ణయ్య అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ముందుగా సీపీఐ(ఎం) పార్టీ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో నున్న నారాయణ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా నల్లపు సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టి ప్రజలను చైతన్యపరిచే గొప్ప వ్యక్తి ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించి, అనేక సమస్యలు పరిష్కరించిన కామ్రేడ్ నున్న నారాయణ కి విప్లవ జోహార్లు అని అన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మాలోత్ కిషన్, కొండబత్తుల వెంకన్న, సీనియర్ నాయకులు ఆమెడ నాగయ్య, గ్రామ కార్యదర్శి కట్ల కృష్ణయ్య, గంధసిరి పద్మ, మల్లమ్మ, బోడ దేవా, గంధసిరి జ్యోతిబసు, రాంచంద్రు, బాబు, భిక్షపతి, భవాని తదితరులు పాల్గొన్నారు.

నున్నా నారాయణ ఆశయ సాధనకు కృషి చేయాలి

సీపీఐ(ఎం) అధ్వర్యంలో వర్ధంతి

నవతెలంగాణ-గార్ల:



సీపీఐ(ఎం) సినియర్ నాయకులు నున్నా నారాయణ ఆశయాలను కొనసాగించేందుకు పార్టీ శ్రేణులు కంకణబద్దులై పని చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ కోరారు. స్దానిక మంగపతిరావు భవనంలో నున్నా నారాయణ 9వ వర్ధంతి ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దాంత నిబద్ధత కలిగిన నారాయణ ఆశయాలను సాధించేందుకు అణగారిన వర్గాల ప్రజలకు అండగా పోరాటాలు చేయడమే నారాయణకు మనం ఇచ్చే నివాళులన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు, బి.హరి, మండల నాయకులు జి.రాజారావు, కె.ఈశ్వర్ లింగం, ఎ.వీరాస్వామి, ఐ.గోవింద్, ఎ.సత్యవతి, ఎం.నాగమణి, టి.రమా, సిహెచ్.ఎల్లయ్య బి.ఉపేందర్ రెడ్డి, బి.లోకేశ్వర్‌రావు, జి.శ్రీను, మౌలానా, సిహెచ్. మౌనిక, క్రై.బాబు, రామకృష్ణ, ఎస్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్/గార్ల:



నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం అలుపెరగని పోరాటం చేసిన సీపీఐ(ఎం) నాయకులు నున్నా నారాయణ అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొమ్మన అశోక్ కుమార్ తెలిపారు. సీపీఐ(ఎం) సినియర్ నాయకులు నున్నా నారాయణ 9వ వర్ధంతిని డోర్నకల్ మండల కేంద్రం లో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నున్నా నారాయణ చిత్ర పటానికి పట్టణ కార్యదర్శి ఎండీ. నవాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులుగా సీపీఐ(ఎం) పార్టీని ముందుకు తీసుకుపోవడంలో పీడిత, తాడిత ప్రజల కోసం అనేక పోరాటాలు చేశారని నారాయణ సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో నాయకులు దాసరి మల్లేశం, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, వెంకన్న వెంకట్ నారాయణ, వెంకటేశ్వర్లు, పి.వెంకట్రాములు, సత్యనారాయణ, పి.సరస్వతి, జెన్నె రాజు తదితరులు పాల్గొన్నారు.

అజిత్ సీడ్ 900తో అధిక దిగుబడి

రైతులకు అవగాహన

నవతెలంగాణ-గూడూరు



అజిత్ సీడ్ ఎసీహెచ్ 900తో పత్తి అధిక దిగుబడి వస్తుందని జిల్లా మేనేజర్ గుగులోత్ భాస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని గాజుల గట్టు గ్రామంలో కొత్త తండాకు చెందిన రైతు ఒక ఎకరం పత్తి సీడ్స్ అజిత్ సీడ్ వారి ఎసీహెచ్ 900 పత్తి రకం పంటను వేయగా భారీ వర్షాలకు పూత దశ నుండి కాయ వరకు తట్టుకునే సామర్థ్యం ఎసీహెచ్ 900 రకం సీడ్స్‌కు మాత్రమే ఉందని రైతులకు తెలియజేసి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ భూక్యా నాగు, రైతులు బోడ రాజునాయక్, నరేష్, రైతులు పాల్గొన్నారు.

సబ్ జైలును సందర్శించిన డీఐజీ సంపత్ కుమార్

డీఐజీకి జైలు అధికారుల ఆత్మీయ సన్మానం..

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ సబ్ జైలును తెలంగాణ జైళ్ల శాఖ డీఐజీ మాధారపు సంపత్ కుమార్ శుక్రవారం సందర్శించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా వచ్చిన డీఐజీ సంపత్ కుమార్‌కు వరంగల్ జిల్లా సబ్ జైళ్ల అధికారి విజయ్ దేని పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జైలు అంతా కలియతిరిగారు. ఖైదీలకు అందిస్తున్న సౌకర్యాలు, జైల్లో అమలు చేస్తున్న పద్ధతుల విషయాలను సబ్ జైల్ జైలర్ మల్లెల శ్రీనివాసరావు డీఐజీకి వివరించారు. జైల్లో పరిశుభ్రత, పచ్చటి వాతావరణం, ఖైదీల సంక్షేమం పట్ల డీఐజీ సంతృప్తి వ్యక్తంచేశారు. ఖైదీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సబ్ జైలు అధికారులు డీఐజీ సంపత్ కుమార్‌కు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జైలు ఉన్నతాధికారులు పట్టేం భిక్షపతి, సిటిజన్ ఫోరం సభ్యులు శంతన్ రామరాజుసదా, నిరంజన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులివ్వండి..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరిన విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రానాయక్

నవతెలంగాణ -మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించి మంజూరుకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రా నాయక్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ ప్రగతి భవనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విన్నవించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కి వినతిపత్రం సమర్పించి విజ్ఞప్తి చేసిన అనంతరం డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రా నాయక్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసేందుకు సాధ్యమైనంత మేర రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని, వెనుకబడిన డోర్నకల్ నియోజకవర్గాన్ని అభివద్ధి చేసేందుకు తమరు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తో కలిసి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నియోజకవర్గ అభివృద్ధి పనులకు కావలసిన నిధులు, సంక్షేమ ఫలాల గురించి తెలియజేసి వాటి తాలూకా పత్రాన్ని అందజేశారు. డోర్నకల్ నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా తీవ్ర నష్టం జరిగిందని, పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి ఆకేరువాగు, సీతారాంతండా సంఘటన ప్రాంతాన్ని తమరు కూడా సందర్శించారని గుర్తు చేశారు. అనేక చెరువులు, కట్టలు తెగిపోయాయని, రోడ్లు, బ్రిడ్జిలు పెద్దమొత్తంలో ధ్వంసమయ్యాయని, కేంద్ర, రాష్ట్ర పరిశీలన అధికారుల బృందం విస్తృతంగా పర్యటించి ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించిందన్నారు. వీటన్నింటికి మరమ్మత్తులు చేయడం కోసం తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరారు. అంతేగాక మరిపెడలో వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులకు అనుమతులు ఇవ్వాలని, మరిపెడ, డోర్నకల్ మున్సిపాలిటీలకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించి, మున్సిపాలిటీల అభివృద్ధికి తోడ్పడాలని ముఖ్యమంత్రిని వేడుకున్నారు. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతంగా డోర్నకల్ ఉందన్నారు. ఈడోర్నకల్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయాలని, ప్రాథమిక,



ప్రాథమికోన్నత, ఉన్నతపాఠశాలలు, ఆశ్రమపాఠశాలలో, మౌళిక సౌకర్యాల కల్పన కోసం నిధులు కేటాయించి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

మిషన్ భగీరథలో రూ.20 వేల కోట్ల అవినీతి నిరూపిస్తా..



ఎంపీ బలరాం నాయక్



నవవతెలంగాణ-గూడూరు

గత ప్రభుత్వం మిషన్ భగీరథలో రూ.20 వేల కోట్ల అవినీతి జరిగిందని నిరూపిస్తానని మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అందుకోసం ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని గత ప్రభుత్వం చేసిన రూ.ఏడు లక్షల కోట్లకు అప్పుకు ప్రతినెలా వడ్డీలు కడుతున్నామని, ఆర్టీసీ బస్సుల కోసం నెలకు రూ.600 కోట్లు, పెన్షన్లు ఇస్తున్నామన్నారు. డిసెంబర్‌లోగా రైతు రుణమాఫీ చేస్తామన్నారు. ప్రభుత్వంపై కొందరు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఎవరి మాయమాటలు నమ్మవద్దన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.

బస్టాండ్ ప్రాంతాన్ని పరిశీలించిన ఎంపీ

ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాన్ని ఎంపీ బలరాంనాయక్ శుక్రవారం పరిశీలించారు. ఆర్టీసీ బస్టాండ్‌లోకి వెళ్లాలంటే ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజలు తెలిపారు. ఎంపీ స్వయంగా ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో ఉండే గుంతలను పరిశీలించారు. అక్కడి నుండే ఆర్టీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్ ద్వారా ఆర్టీసీ బస్టాండ్‌లో తక్షణమే సీసీ వేయించాలని కోరారు. తక్షణమే మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి బస్టాండ్ ప్రాంతమంతా సీసీ చేయడానికి హామీ ఇచ్చారు. తదుపరి బస్టాండ్‌లో ఉన్న మహిళలతో మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బస్సు ద్వారా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా, మాజీ జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ ఎండిఖాసీం, మండల సీనియర్ నాయకులు మాధవ పెద్ది అమరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చల్లా వెంకట్‌రెడ్డి, ఆవుల అశోక్, హెచ్.శివ, మల్లేష్‌యాదవ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మతోన్మాద భావాజాలంపై పోరాడాలి.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

భారతదేశ అభివృద్ధికి మతోన్మాదం గోడ్డలి పెట్టుగా మారిందని, తద్వారా మన దేశం ప్రపంచ దేశాల ముందర అవమాన పాలవుతుందని, కమ్యూనిస్టుల ఐక్య పోరాటాల ద్వారానే మతోన్మాద భావాజాలంపై తీవ్రంగా పోరాడాలని సీపీఐ(ఎం) మహ బూబాబాద్ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఐ(ఎం) కేసముద్రం మండల 6వ మహాసభ చాగంటి కిషన్, గొడిశాల వెంకన్న, వేల్పుగొండ సావిత్ర అధ్యక్షతన హరిహర గార్డెన్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాధుల శ్రీనివాస్ ప్రారంభ ఉపన్యాసం చేస్తూ మూడోసారి గద్దెనెక్కిన మోడీ సర్కార్ ఆది నుండి నేటి వరకు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో ఘోరంగా విఫలమైందన్నారు. దానిని కప్పిపుచ్చుకోవడానికి ప్రజల్లో తిరిగి ప్రాభల్యాన్ని కాపాడుకోవడం కొరకు రామ మందిరాన్ని తెరపైకి తెచ్చి ప్రజల ఓట్లు దండుకున్నారన్నారు. రైతు వ్యతిరేకి నల్ల చట్టాలు తెచ్చి, రైతాంగం చేసిన అలుపెరుగని పోరాటంతో రైతులకు క్షమాపణ చెప్పి తప్పించు కుంటున్నాడన్నారు. పేదల సంక్షేమం గురించి అరకొర నిధులు ఇచ్చి కార్పోరేట్ కంపెనీలకు రూ.లక్షల కోట్లు రాయితీ ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలు గమనించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వేగవంతంగా అమలు పరచాలన్నారు. భవిష్యత్తులో సీపీఐ(ఎం) పార్టీని కేసముద్రం మండలంలో అన్ని గ్రామాలలో విస్తరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈమహాసభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడిగంటి రాజన్న, సుర్నాపు సోమయ్య, అలువాల వీరయ్య, ఆకుల రాజు, మహాసభ పరిశీలకులుగా పాల్గొన్నారు. మహాసభ ప్రారంభంలో పుట్ట ముత్తయ్య సీనియర్ నాయకులు అరుణ పథకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మార్తినేని పాపారావు, బొబ్బాల యాకుబ్ రెడ్డి, మోడం వెంకటేశ్వర్లు, తాడబోయిన శ్రీశైలం, జల్లె జయరాజ్, గొడిశాల వెంకన్న, వేల్పుగొండ సావిత్ర, ఆవుల వెంకన్న, నీరుటి జలంధర్, ఇస్లావత్ పతాని, పోతరబోయిన ఉప్పలయ్య, సుంకరి వెంకన్న, తాడు బోయిన లింగమ్మ, మోడెం శాంతమ్మ , కదిర రాజు, గుగులోతు కేశ జాటోతు వెంకన్నలుపాల్గొన్నారు.

మత్స్య సొసైటీకి ఐదు లక్షల ఉచిత చేప పిల్లల పంపిణీ

డీఎఫ్‌వో బానోతు వీరన్న

నవతెలంగాణ-మరిపెడ



మత్స్యకారుల సొసైటీ అభివృద్ధికి ఉచితంగా 5 లక్షల ఉచిత చేప పిల్లలను పంపిణీ చేసి మత్స్య సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని వారంతా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని తెలంగాణప్రభుత్వం లక్ష్యమని డీఎఫ్‌వో బానోతు వీరన్న అన్నారు. ఈనేపథ్యంలో డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్, ఆదేశాల మేరకు మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు వీరన్న తెలిపారు. శుక్రవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని మత్స్యకారులకు చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా వీరన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా 100 శాతం సబ్సిడీతో చేప పిల్లలు 29 చెరువులకు మంజూరు చేయగా, 19 చెరువులలో పంపిణీ చేసినట్లు తెలిపారు. మరో 10 చెరువులలో త్వరలో పంపిణీ చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మత్స్య సహకార సొసైటీ సహాయ అధికారి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పెండ్లి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ భయ్యా భిక్షం, మత్స్య సొసైటీ జిల్లా అధ్యక్షులు పిట్టల ధనంజయ్, చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్, ఎం.వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు బయ్య ఉపేందర్, బోయిని వెంకన్న, బోయిని శ్రీనివాస్, గడ్డం శ్రీను తదితరులు ఉన్నారు

ఎక్సైజ్ శాఖ వాహనాలను తొలగించాలి

సీపీఐ(ఎం) పట్టణ కమిటీ అధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా

మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గ్రంథాలయం ఎదుట పార్కింగ్ స్థలంలో పెట్టిన ఎక్సైజ్ శాఖ వాహనాలను తక్షణమే తొలగించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) తొర్రూర్ పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన అనం తరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్‌కు అందజేశారు. ఈధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బొల్లం అశోక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్రంథాలయం ముందు పార్కింగ్ స్థలంలో ఎక్సైజ్ శాఖ వారు పలు కేసులలో సీజ్ చేసిన వాహనాలను పెట్టడం వల్ల గ్రంథాలయానికి వచ్చే పుస్తక పఠన ప్రియులు వాహనాలు నిలిపేందుకు స్థలం లేక ఎక్కడ వాహనాలు నిలపాలో తెలియక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. మున్సిపల్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు స్పందించి గ్రంథాలయం ముందు ఉన్న వాహనాలను తీసివేసి మరోచోటుకు తరలించి వాహనదారులకు, గ్రంథాలయానికి వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. లేనిఎడల గ్రంధాలయానికి వచ్చే పుస్తక పఠన ప్రియులను పట్టణంలోని ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. వినతి పత్రం తీసుకున్న కమిషనర్ స్పందించి మాట్లాడుతూ తక్షణమే ఆ వాహనాలు తీసివేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు జమ్ముల శ్రీనివాస్, పెరుమాండ్ల మధుబాబు, కొంపెల్లి వెంకట్ రెడ్డి, నిమ్మల సోమయ్య, శివరాత్రి యాకన్న, బీమానాయక్, వీరభద్రం, పురుషోత్తం, మందపురి శ్యామ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

గీతా కార్మికుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలి

కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రవి గౌడ్

నవతెలంగాణ-పెద్దవంగర:



గీతా కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు అనపురం రవిగౌడ్ అన్నారు. శుక్రవారం బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కల్లు గీతా కార్మిక సంఘం 67 వార్షికోత్సవానికి మండలం నుండి గౌడ సంఘం నాయకులు తరలి వెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి అవుతున్నా ప్రభుత్వాలు మారాయి తప్పా, కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కరించలేకపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంఘానికి కేటాయించిన నిధులు ఖర్చు చేయకపోవడం వల్ల గీత కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పు లేదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది మాసాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రభుత్వం కల్లు గీత కార్మికుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. వృత్తి రక్షణ కోసం గీత కార్మికుల యువత ఉపాధి అవకాశాలు మెరుగు కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గీత కార్మికులందరికీ మోటర్ బైక్ లు ఇవ్వాలని, గీత కార్మికులు సహజ మరణం పొందిన ఎక్స్‌గ్రేషియా వచ్చే విధంగా గీతన్న బీమా పథకాన్ని అమలు చేయాలని, ప్రతి గీత కార్మికుల కుటుంబానికి రూ.రెండు లక్షల సబ్సిడీ రుణం ఇవ్వాలన్నారు. గీతన్నలకు ఎక్స్‌గ్రేషియా రూ.10లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడి యాకన్న, అయోధ్య, సంపత్, ప్రభాకర్, సోమయ్య, బెల్లంకొండ సోమయ్య రాజు, బండి లచ్చయ్య, మల్లేష్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

తాహసీల్ధార్ కార్యాలయం ఎదుట ఎఐకేఎంఎస్ ధర్నా

నవతెలంగాణ-బయ్యారం:



మొక్కజొన్న రైతులకు నకిలీ విత్తనాలు అమ్మిన వ్యాపారులపై చర్యలు తీసుకొని రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈధర్నాను ఉద్దేశించి ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలోని ఏజెన్సీలో మొక్కజొన్నతో పాటు వరి, పత్తి ప్రధానమైన పంటలు, ఏజెన్సీలో ఉన్న గిరిజనులు, గిరిజనేతర రైతాంగం మొక్కజొన్న పంటను విస్తృతంగా సేద్యం చేస్తారన్నారు. దీన్ని ఆసరా చేసుకున్న వ్యాపార వర్గాలు గిరిజన రైతులకు కల్తీ విత్తనాలు అంటగట్టి అధిక దిగుబడులు వచ్చి లాభాలు వస్తాయని అంటగట్టారని, మొక్కజొన్న మొదట్లోనే ఏపుగా పెరగలేదని, తీరా చేతికందే దశలో కంకి సరిగ్గా రాక గింజలు కూడా కంకికి పట్టలేదని, వేలాది రూపాయలు పెట్టి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు అధిక దిగుబడులు వస్తాయని ఆశించారని, కాని వారికి నిరాశ మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రైవేటు వ్యాపారుల వద్ద వేలాది రూపాయలు వడ్డీకి తెచ్చి ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేస్తే మొక్కజొన్న కంకులు రాక, దిగుబడి రాని స్థితి ఉందని, అతివృష్టి వలన పంట నష్టపోయి రైతులు తీవ్రమైన నష్టానికి గురయ్యారన్నారు. దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖాధికారులు కనీసం పరిశీలన కూడా చేయని స్థితి నెలకొని ఉందన్నారు. నకిలీ విత్తనాలు, పురుగు మందులు మార్కెట్‌లో అమ్ముతున్నా రెవెన్యూ శాఖ గాని, వ్యవసాయ శాఖ అధికారులు కాని ఏమాత్రం చర్యలు తీసుకోకుండా, పంట నష్టంపై ఎటువంటి కనీస చర్యలు తీసుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే నకిలీ విత్తనాలు అమ్మిన వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అకాలవర్షాల వల్ల నష్టపోయిన రైతాంగానికి పంట నష్ట పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈఅంశాలపై పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని ధర్నా నిర్వహించి తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు రామగిరి భిక్షం, బానోతు నరసింహ, నాయకులు మేకపోతుల నాగేశ్వర్‌రావు, మురళీకృష్ణ, గంగారం భిక్షం, శివారపు శ్రీధర్, నేతకాని రాకేష్, బోనగిరి మధు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

అంతరాయం లేకుండా నీటి సరఫరా జరగాలి

రెండవరోజు కొనసాగిన శిక్షణ

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

అంతరాయం లేకుండా మంచినీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ గ్రిడ్ డీఈ స్వామిదాస్ తెలిపారు. మండల శివారు వెలికట్ట పరిధిలోని మిషన్ భగీరథ భవనంలో మంచినీటి సరఫరాలో తలెత్తే సమస్యలపై గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో వాటర్ మెన్‌లకు రెండు రోజులుగా కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమం శుక్రవారం కొనసాగింది. ఈసందర్భంగా స్వామిదాస్ మాట్లాడుతూ గ్రామాల్లో నీటి సరఫరాలో అంతరాయం రాకుండా జాగ్రత్త వహించాలని కోరారు. సరఫరాలో అంతరాయం ఉన్న ప్రాంతాలను గుర్తించి చర్య లు తీసుకోవాలని కోరారు. లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మత్తులు చేసి నీటి సరఫరా పునరుద్ధరించాలని తెలిపారు. నీ నీటి నాణ్యత, లీకేజీలు, ట్యాంకుల శుభ్రత, చేతి పంపులు, సింగిల్ ఫేజ్ , త్రీ ఫేజ్ మోటార్ల నిర్వహణ తదితర అంశాలపై తొర్రూరు, పెద్దవంగర మండలాల నీటి సహాయకులకు శిక్షణ కొనసాగింది. ఈకార్యక్రమంలో ఏఈఈ వెంకటేశ్వర్‌రెడ్డి, పెద్దవంగర ఏఈ యాకూబు పాషా, శిక్షకుడు చిట్టి మల్ల సోమన్న, నీటి సహాయకులు పాల్గొన్నారు

మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలి

నెక్కొండ ఎస్సై మహేందర్

నవతెలంగాణ-నెక్కొండ

సమాజంలో అనేక ప్రాంతాలలో మానవ అక్రమ రవాణా ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, అక్రమ రవాణాని నిర్మూలించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్సై మహేందర్ కోరారు. నెక్కొండ పోలీస్‌స్టేషన్‌లో శ్రీధరని సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ఈదునూరి రమేష్‌తో కలిసి ఎస్సై మహేందర్ శ్రీధరణి స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో వాక్ ఫర్ ఫ్రీడమ్ మానవ అక్రమ రవాణా నిర్మూలన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో నేరగాళ్ల ను కట్టడి చేసేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగల పౌరునిగా వ్యవహరించాలన్నారు. విద్యార్థుల్లో, ప్రజలల్లో సరైన అవగాహన పెంపొందించేలా స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలన్నారు. నెక్కొండలో అక్టోబర్ 19న మానవక్రమ రవాణాపై 200 మంది యువత, విద్యార్థులతో అవగాహన ర్యాలీ, మనవహారం, వాక్ ఫర్ ఫ్రీడమ్ చేపడుతున్నట్లు రమేష్ చెప్పారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మోహన్, యాకమ్మ, సాయిరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ బండారుపల్లి వినయకుమారి శ్రీనివాసరావు, వెంకన్న, గౌతమ్, శ్రీలత, తిరుపతి, చైతన్య కుమార్, విజేందర్, నరేష్ పాల్గొన్నారు.



నెక్కొండ జీపీ కార్మికుడు మృతి

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ గ్రామపంచాయతీ కార్మికుడు ఈదునూరి జంపయ్య బుధవారం రాత్రి అనారోగ్యంతో శుక్రవారంమృతి చెందాడు. జంపయ్య గ్రామ పంచాయతీలో 20ఏండ్లుగా స్వీపర్‌గా పని చేశారు. బాధిత కుటుంబాన్ని మార్కెట్ చైర్మన్ హరీష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్, నాయకులు ప్రభాకర్, సాయికృష్ణ తదితరులు పరామర్శించి సంతాపం తెలిపారు. సొసైటీ చైర్మన్ మారం రాము, న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, ఈదునూరి వెంకన్న తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. పంచాయతీ కార్యదర్శి సదానందం, జీపి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య సందర్శించి పార్థివదేవానికి నివాళులర్పించారు. పంచాయతీ కార్యదర్శి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో జిల్లా నాయకురాలు గజ్జెల మౌనిక, యూనియన్ మండల అధ్యక్షులు భూక్య నరేష్, మండల ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు, మెరుగు మదార్, ఈదునూరి బిక్షపతి, గుజ్జునూరి రాజు, సింగారపు కర్ణాకర్, బస్కే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం గొల్లపల్లి గ్రామ శివారు గేటుపల్లి రైల్వే గేటు సమీపంలో గూడ్స్ రైలు ఢీకొని ఓ వృద్ధురాలు మృతి చెందింది. స్థానికుల తెలిపిన వివరాల మేరకు...గొల్లపెల్లికి చెందిన తిరుపతమ్మ పత్తి వేరడానికి కూలీకి వెళుతున్న క్రమంలో తిరుపతమ్మ మూడోలైన్‌పై దాటుతుండగా గూడ్స్ రైలు ఢీకొని మృతి చెందినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు బాల్య కుమారస్వామి సమీపంలోని తన పొలంలో పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో బోరు వద్ద కరెంట్ మోటార్ ఆన్ చేస్తుండగా వైరు ఊడి పడడం వల్ల విద్యుత్ షాక్ గురైనట్లు స్థానికులు తెలిపారు. మృతునికి భార్య సునీత, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని ఎంజీఎంకు తరలించారు.



ఇందిరమ్మ కమిటీలను గ్రామసభల్లోనే ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు కమిటీలో భాగంగా ఇందిరమ్మ కమిటీలు గ్రామ సభల్లోనే ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్‌సాగర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. గ్రామాలలో, మున్సిపల్ పరిధిలో గ్రామసభలు నిర్వహించి కమిటీలను పార దర్శకంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి, మాజీ ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కోమల హిలేందర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు తోటకూర రాజమణి, బానోతు అనితశ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీను, మాజీ సర్పంచులు పొనుగోటి భాస్కరరావు, గుజ్జ సంపత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ అన్నమనేని ఉమయతిరాజరావు, చిలుముల సోమయ్య, సీనియర్ నాయకులు సిల్వర్ కుమారస్వామి, ఏరుకొండ వేణుగోపాల్ రావు,మండల యూత్ చందర్ రావు,బొచ్చు జ్యోతి యాదగిరి,కంకర్ల రవి, సుధాకర్, ఎల్లయ్య కంజర్ల మహేష్, నర్సయ్య, సమ్మయ్యసమీర్, మధు, ఎండీ.రహీమ్, ఐలయ్య నాన్య, బలరాం, జోగుల కుమార్, మంగ్య పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి నివాళులు

నవతెలంగాణ-చెన్నారావుపేట

మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ పరామర్శించి నివాళులర్పించారు. మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన పడిదం కట్టస్వామి ఆర్‌ఎంపి వైద్యుడిగా సేవలందిస్తూ గుండెంగ గ్రామంలో స్థిరపడ్డారు. గత కొన్ని రోజులుగా అతని భార్య పడిదం నవనీత అనారోగ్యానికి గురై గురువారం మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని సొంత గ్రామం అక్కల్‌చెడకు తీసుకు రావడంతో కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ ఆమె మతదేహంపై పూలమాలవేసి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, తూటి రమేష్, మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు భరత్, బోనగిరి సారయ్య, బాదావత్ వీరు నాయక్, బాదావత్ పెద్ద వీరు, భూక్య సురేష్, ముత్యం భద్రయ్య, పెద్దమ్మల రాజేందర్, లావుడ్య వెంకన్న, భూక్య రవి, ఆకుల అశోక్, షేక్ ఖయాజ్, ఒంటరి బాబు, ఒంటరి రాజు, పడిదం కట్టస్వామి, కరెడ్ల శివ, ఇస్లావత్ రాంచంద్రు, బోనగిరి ప్రశాంత్, బాదావత్ సంతోష్, బాదావత్ సురేష్, సంతోష్, సతీష్, బానోత్ రవి, నాయిని రమేష్ పాల్గొన్నారు.



రైతు ఉత్పత్తి దారుల మ్యాక్ లిమిటెడ్ ప్రారంభం

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రీభవాని రైతు ఉత్పత్తిదారుల మ్యాక్ లిమిటెడ్ కేంద్రాన్ని శుక్రవారం భారతి కిసాన్ సంఘ్ వరంగల్ బాగ్ ప్రముఖ్ మురళీధర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, సీబీబీఓ జనరల్ మేనేజర్ వినయ్‌కుమార్, సంస్థ డైరెక్టర్లు, షేర్ హోల్డర్లు, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన పంతంగి ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అత్తి కుమారస్వామి శుక్రవారం పరామర్శించి వారికి 50కేజీల బియ్యం, ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బాల్లె రాజు, నాయకులు పట్టాపురం రాజు, జుట్టుకొండ రాజు, నరుకుడు రవీందర్, వల్లందాసు నరసయ్య, వడ్లకొండ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగు కుమారస్వామి, మోడం రమేష్, పట్టాపురం కొమురయ్య బైరి ఎల్లేష్, జుట్టుకొండ దేవేందర్, బిక్షపతి, వీరయ్య వేణు వెంకటేష్ అనిల్ పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్

నవతెలంగాణ-కాశిబుగ్గ

పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని 37వ డివిజన్ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ అన్నారు. శుక్రవారం 37వ డివిజన్ పరిధిలోని ఎంఎం నగర్, గిరిప్రసాద్‌నగర్ కాలనీలలో దరఖాస్తు చేసుకున్న వారికి విద్యుత్ అధికారులతో కలిసి కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ నూతన కరెంటు మీటర్లు అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్స్ ఉచిత కరెంట్ పొందాలంటే మీటర్లు లేని వారు రూ.920 చెల్లిస్తే కొత్త మీటర్లు ఇస్తున్నందున లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ నలివెల రవి, లైన్‌మెన్ రఘు స్థానిక నాయకులు షబ్బీర్, శ్రీను, ఏలియా, రాజు, జగన్ పాల్గొన్నారు.



ఏనుమాములలో బస్తీ దావఖనా ఏర్పాటు చేయాలి

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఏను మాములలో బస్తీ ధావఖనా ఏర్పాటు చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు కోరారు. శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా అభివృద్ధి పర్యవేక్షణ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గం లోని విలీన గ్రామమైన 14వ డివిజన్ ఎనుమాముల మార్కెట్‌లో పేద ప్రజలు కూలీనాలీ చేసుకొని బతుకుతున్నారని, వారు అనారోగ్య బారినపడితే ప్రైవేట్ హాస్పిటల్లో చూపించు కునే స్తోమత లేనందున డివిజన్‌లో బస్తీ దావఖాన ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఎమ్మెల్యే కోరారు.



బాధిత కుటుంబాలకు పరామర్శ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన బాధిత కుటుంబాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు. ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన కరిష్మా అనే బాలింత తీవ్ర అనారోగ్యంతో రెండు రోజుల క్రితం మరణించగా ఎమ్మెల్యే నాగరాజు కరిష్మా భర్త అస్లాంను, వారి ముగ్గురు పిల్లలను కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. అనంతరం ఎన్టీఆర్ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అడుప మహేష్ కుమారుడు అడుప రాహుల్ కొద్ది రోజుల క్రితం పెనాయిల్ తాగి హాస్పిటల్‌లో చికిత్స పొంది ఇంటికి రాగా ఎమ్మెల్యే రాహుల ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఎన్టీఆర్ నగర్ శాఖ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్ధన్నపేట ఏసీపీ కార్యాలయంలో సీపీ తనిఖీ

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట పోలీస్ డివిజనల్ కార్యాలయాన్నివరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా శుక్రవారం తనిఖీ చేశారు. వర్ధన్నపేట ఏసీపీ కార్యాలయానికి చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ స్వాగత పలికి ఏసీపీ నర్సయ్య మొక్కలను అందజేశారు. అనంతరం పోలీస్ డివిజనల్ కార్యాలయానికి సంబంధించిన రికార్డులను సీపీ పరిశీలించడంతో పాటు ఏసీపీ దర్యాప్తు అధికారిగా వున్న పెండింగ్ కేసుల వివరాలు, నేరస్తుల అరెస్ట్, కేసుల దర్యాప్తు స్థితిగతులపై ఏసీపీని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా డివిజనల్ పోలీస్ అధికారులతో కమిషనర్ ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారుల పనీతీరుపై సమీక్షా జరిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ ప్రతిష్ఠకు భంగం కలిగించే రీతిలో అధికారులు వ్యవహరిస్తే సహించేది లేదని, ప్రజలు పోలీసులపై పెట్టిన నమ్మకానికి తగ్గట్లుగా పని చేయాలని సూచించారు. ముఖ్యంగా డయల్ 100నుండి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తక్షణమే స్పందించి త్వరితగతిన బాధితులకు సాయం అందించాలని. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ కార్యాలయం ఆవరణలో పోలీస్ కమిషనర్ మొక్కలను నాటారు. ఈ తనిఖీల్లో వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, వర్ధన్న పేట, పాలకుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్‌రావు, మహేందర్‌రెడ్డి, ఎస్ఐలు రాజు, శ్రవణ్, సజన్, చందర్, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.



అభ్యసన సామర్థ్యాలను మెరుగు పర్చాలి : డీఐఈఓ

నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాళ్లు విద్యార్థుల హాజరు, అభ్యసన సామర్థ్యాల మెరుగుదలపై దృష్టి సారించాలని వరంగల్ జిల్లా ఇంటర్మీడి యేట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ అన్నారు. శుక్రవారం నగరంలోని పలు ప్రైవేటు జూని యర్ కళాశాలలను సందర్శించి రికార్డులను పరిశీ లించారు. జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు, అధ్యా పకులకు పలు సూచనలిచ్చారు. ఆన్‌లైన్ అడ్మిషన్లను ఎప్పటి కపుడు నవీకరించాలని ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. కళాశాలల్లో విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉందని, హాజరు పెంపు కోసం అధ్యాపకులు కృషి చేయాలన్నారు. జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న సేవలను, కళాశాల టైం టేబుల్, విద్యార్థుల ఫలితాలు, అటెండెన్స్, రికార్డులను పరిశీలించారు. కాలానుగుణంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అధ్యాపకులు బోధనా రీతులను మెరుగు పర్చుకోవాలని, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్స్‌కుగాను సిద్ధ పరచాలన్నారు. కళాశాలల్లో విద్యార్థులను పోటీ పరీక్షలకు అను గుణంగా తీర్చి దిద్దడానికి కృషి చేయాలని సూచించారు. తనిఖీలో భాగంగా బోర్డు నిర్దేశించిన అకా డమిక్ నిబంధనలను వివరిస్తూ రికార్డుల నవీకరించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో కార్యాలయ సిబ్బంది సందీప్, కొలంబో పాల్గొన్నారు.



నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకట్రాం నరసయ్య

నవతెలంగాణ-ఖానాపురం

భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య అన్నారు.ఈ సందర్భంగా వారు శుక్రవారం వేపచెట్టు తండా గ్రామంలో నష్టపోయిన పత్తి పంటలను, వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆరు కాలం కష్టించిన రైతులకు వర్షాలు తీవ్ర నష్టం మిగిలించిందని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన పంటలను ప్రభుత్వం అంచనా వేసి వెంటనే పంట నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ఒకవైపు రైతు భరోసా అందక, భారీ వర్షాల ప్రభావంతో రైతులు నష్టపోయి నడిరోడ్డున పడే పరిస్థితి ఎదురైందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు అప్పుల ఊబిలో కురుకపోకముందే ప్రభుత్వం స్పందించి వారిని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ సర్పంచ్‌లు కాస ప్రవీణ్‌కుమార్, భూక్యా పద్మావతి వెంకన్న, పద్మ అశోక్, గ్రామ అధ్యక్షులు ఎస్ కె యాకుబ్‌పాషా, యాదగిరి పాల్గొన్నారు.



పీఆర్టీయూ కృషితోనే బదిలీలు

నవతెలంగాణ-నెక్కొండ

ఆదర్శ పాఠశాలల్లో ఉపాధ్యాయులు 11ఏళ్లుగా వేచి చూస్తున్న బదిలీలకు పీఆర్టియు బదిలీలు జరిగేలా కృషి చేసిందని పిఆర్టియు టిఎస్ నెక్కొండ మండల అధ్యక్షులు మాలోత్ ప్రతాప్‌సింగ్ అన్నారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో భాగంగా మండలంలోని ఆదర్శ పాఠశాల, చంద్రుగొండ, సూరిపల్లి, దీక్షకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతాప్‌సింగ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో దశబ్దాలుగా పిఆర్టియుటీఎస్ చొరవతోనే ఉపాధ్యాయరంగ సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు 12ఏండ్లుగా కాని బదిలీలు కేవలం పిఆర్టియుతోనే సాధ్యమయ్యాయని తెలిపారు. త్వరలోనే ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు 010 పద్దు కింద జీతాలు, సర్వీస్ రూల్స్, హెల్త్ కార్డ్స్ ఇప్పించడానికి పిఆర్టియుటీఎస్ తరపున కృషి చేస్తామన్నారు. రాబోవు ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పిఆర్టియుటీఎస్ తరుపున పోటి చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియుటీఎస్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి కర్ర యాకూబ్ రెడ్డి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రణయ్‌కుమార్, చంద్రుగొండ, సూరిపల్లి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, పరమేశ్వర్, పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రవీంద్రనాథ్, మండల బాధ్యులు యుగేందర్, ఐలయ్య, భూలక్ష్మి, బిక్షపతి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం ఆదర్శ పాఠశాలకు ఇటీవల బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులను పిఆర్టియుటీఎస్ నెక్కొండ శాఖ పక్షాన సన్మానించారు.



అక్రమంగా పశువుల తరలింపు

డీసీఎంను పట్టుకున్న పోలీసులు
డీసీఎం, నిందితుల కారు సీజ్
ఐదుగురిపై కేసు నమోదు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

డీసీఎం వాహనంలో అక్రమంగా తరలిస్తున్న పశువులను పట్టుకున్నట్లు ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో డీసీఎం వాహనం, ఒకదాని ఒకదాని వెనుక ఒకటి వేగంగా పోవడాన్ని గమనించామన్నారు. డీసీఎం వాహనాన్ని నిలిపివేసి పరిశీలించగా అందులో 22పశువులు ఉన్నాయన్నారు. పశువులకు తరలించేందుకు సంబంధించిన ఆధారాలు ఏమీ లేకపోవడంతో డీసీఎం వాహనంతో పాటు ముందు కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వీరిలో ఏటూరు నాగారంకు చెందిన కన్నెబోయిన శ్రీను కొంతకాలంగా పశువులను అక్రమ రవాణా చేస్తున్నారని తెలిపారు. మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన ఆత్కూరి రవీందర్, ఏటూరునాగారం మండలం దొడ్ల కొత్తూరు గ్రామానికి చెందిన జైస్లావత్ కుమార్, ములుగు జిల్లా జంగాలపల్లి గ్రామానికి చెందిన కొడాలి కృష్ణ, శ్రీను అనే ఐదుగురుపై కేసు నమోదు చేసి వారివాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. మండల వ్యాప్తంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రతిరోజు నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వం అందించే పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ్‌కుమార్ తెలిపారు. వర్ధన్నపేట మండల పరిధిలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భవాని రైతు ఉత్పత్తిదారుల సంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడారు. గో ఆధారిత ప్రకతి వ్యవసాయదారుల సంఘం అధికారులు మురళీధర్, వినయ్ కుమార్, సొసైటీ సిబ్బంది, డైరెక్టర్లు షేర్ హోల్డర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వారు మాట్లాడుతూ రైతు సమస్యలకు ఐకమత్యంగా ఉండటమే సమాధానమని, కలిసికట్టుగా ఉండి ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలను అందుకోవాలని రైతులను విజ్ఞప్తి చేశారు. పత్తి అమ్మకాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వ్యవసాయ అధికారి విజయకుమార్ వివరించారు. రైతు ఉత్పత్తిదారుల ప్రాముఖ్యత గురించి గో ఆధారిత ప్రకతి వ్యవసాయదారుల సంఘం అధికారులు తెలిపారు.

పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతు

నిద్ర అవస్థలో ఎన్‌హెచ్ అధికారులు

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

మండల కేంద్రంలోని ఐటీడీఏ ప్రాంతం నుండి చెక్‌పోస్టు వరకు గల మూలమలుపు జాతీయ రహదారి పూర్తి అధ్వానంగా మారడంతో గమనించిన పోలీసులు శుక్రవారం రోడ్ల మరమ్మతులు చేపట్టారు. జిల్లా ఎస్పీ శబరిస్ ఆదేశాల మేరకు.. ప్రమాదాలను నివారించేందుకు సీఐ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్‌ల ఆధ్వర్యంలో మరమ్మతు పనులు చేపట్టారు. ఇప్పటికే కమలాపురం వెళ్లే రహదారి వరంగల్‌కు వెళ్లే రహదారులు ఇసుక లారీల వేగానికి ధ్వంసం కావడంతో వాటిని కూడా పలుమార్లు పోలీసులు గుంతలు పూడ్చి ప్రమాదాలు జరగకుండా మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్లు, జాతీయ రహదారులు ఈ విధంగా ధ్వంసం అవుతున్న నేషనల్ హైవే అధికారులు మత్తు నిద్రను వీడటం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల సేవలను ప్రజలు ప్రశంసిస్తున్నారు.



'చందా శేషగిరి' గుండెపోటుతో మృతి

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం సమ్మక్క వనదేవత పుట్టిన ఊరు అయినా బయ్యక్కపేటలో సమ్మక్క వనదేవత అనలుదారు తలపతి వంశస్తులైన (పూజారి) చందా శేషగిరి (45) గురువారం సాయంత్రం గుండెపోటు రావడంతో, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలో మృతి చెందారు. బయ్యక్కపేటలో ఆయన స్వగృహంలో దాహన సంస్కారాలు నిర్వహించారు. సమ్మక్క వనదేవత తలపతి అయిన చందా శేషగిరి మృతి పట్ల బయ్యక్కపేట గ్రామం శోకసముద్రంలో మునిగింది. కాగా గత పది రోజుల క్రితం వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహించే వారి అక్క చందగౌరీ మృతి చెందింది. ఆమె దశదినకర్మ ఈరోజు ప్రారంభం. అక్క దశదిన కర్మ రోజు తమ్ముడు చందా శేషగిరి గుండెపోటుతో అనంత లోకాలకు చేరడం (మృతి)తో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

నేడు జిల్లా వ్యాప్తంగా పలు మండలాలకు విద్యుత్ అంతరాయం

ములుగు డివిజనల్ ఇంజనీర్ పులుసం నాగేశ్వరరావు

నవతెలంగాణ-తాడ్వాయి

నేడు శనివారం ములుగు జిల్లా వ్యాప్తంగా తాత్కాలికంగా మరమతుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, ములుగు జిల్లా (ఎంపీడీసీఎల్, డీఈ) డివిజనల్ ఇంజనీర్ పులుసం నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11కేవీ ఉప కేంద్రాలలో మరమ్మతుల వల్ల శనివారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు ములుగు జిల్లాలోని కాసిందేవిపేట, అబ్బాపూర్, పందికుంట, వెంకటాపూర్, మల్లంపల్లి, లక్ష్మీదేవిపేట, పస్రా, కాటాపూర్, మేడారం, వాజేడు, వెంకటాపురం సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.



శుభకార్యానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రానికి చెందిన బండి రాజుముదిరాజ్ కుమారుల 'పంచ కట్టు' కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పిఏసిఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, మాజీ సర్పంచ్ ఇర్సుప నీల్ ధౌర, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు రవి, గ్రామ కమిటీ అధ్యక్షులు కాక రాజేందర్, మండల నాయకులు సంఘం రాము, భాస్కర్, కళ్యాణ, రాజన్న, బండారి అనిల్, బండి శ్రీను, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజు కుమారులను ఆశీర్వదించారు.



కళలతో సృజనాత్మకత పెంపు

మంగపేట ఎంఈఓ మేనక

నవతెలంగాణ-మంగపేట

నత్యం, నటన, గానం వంటి కళలను ప్రోత్సహిస్తే అవి విద్యార్థుల్లో సజనాత్మకశక్తిన పెంపొందిస్తాయని మండల విద్యాధికారి పి. మేనక అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో మండల స్థాయి కళా ఉత్సవ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ మేనక ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాఉత్సవ్ పోటీలలో విద్యార్థులు ఆరు అంశాలలో తమ ప్రతిభను ప్రదర్శించగా ఉత్తమ ప్రదర్శన కనబరిచిన రీసా, అక్షర భాస్కర్, ఉదయ్‌లకు మేనక చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యాబుద్ధులతో పాటు ఆటపాటలు లలిత కళల్లో ప్రవేశం కల్పించడం ద్వారా విద్యార్థుల సజనాత్మకశక్తిని పెంపొడిస్తాయని అన్నారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లాస్థాయి పోటీలకు పంపిస్తామని ఎంఈఓ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



యూజీసీ నెట్ ఫలితాల్లో అర్హత సాధించిన రాజేందర్

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన పడిదం సాంబయ్య-రేణుక దంపతుల కుమారుడు కవి, గాయకుడు పడిదం రాజేందర్ యుజిసి నెట్ ఫలితాల్లో అర్హత సాధించాడు. దేశవ్యాప్తంగా నిర్వహించిన యుజిసి నెట్ ఫలితాల్లో 300మార్కులకుగాను 142 మార్కులు పొందాడు. దీని ద్వారా రాజేందర్ డాక్టరేట్ పీహెచ్‌డీ, అసిస్టెంట్ ప్రొఫెసర్, డిగ్రీ లెక్చరర్, జూనియర్ లెక్చరర్ కోసం పరీక్ష రాసుకోవడానికి అర్హత సాధించినట్లు తెలిపాడు. యూజీసీ నెట్ ఫలితాలలో అర్హత సాధించిన రాజేందర్‌ను అతని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.



పర్వతగిరి ఏడీఈగా తిరుపతినాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి విద్యుత్ ఏడీఈగా వాంకుడోత్ తిరుపతి నాయక్ బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన చంద్రమౌళి వరంగల్‌కు బదిలీ కాగా అతని స్థానంలో తిరుపతి నాయక్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. తిరుపతి నాయక్ ఆత్మకూరు, ములుగు, వరంగల్‌లో ఏఈగా పని చేశారు. ప్రమోషన్‌పై మహబూబాబాద్‌లో ఏడీఈ గా బాధ్యతలు నిర్వహించి బదిలీపై పర్వతగిరికి వచ్చారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
శనివారం అక్టోబర్ 19, 2024



పోలిస్‌స్టేషన్ ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లింపు

నవతెలంగాణ- టేకుమట్ల

మండల కేంద్రంలో టేకుమట్ల పోలిస్ స్టేషన్ ప్రాపర్టీ టాక్స్‌ని టేకుమట్ల గ్రామపంచాయతీ కార్యదర్శి సాంబ శివుడుకి చెల్లించినట్టు ఎస్సై గోగికారి ప్రసాద్ తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు ఆ యనను సాదరంగా ఆహ్వానించి స్వ యంగా ట్యాక్స్ చెల్లించారు. చెల్లించి నందుకు ఎస్ఐ ప్రసాద్‌కు పంచాయతీ కార్యదర్శి ధన్యవాదాలు తెలిపారు.

సూరారంలో వైద్యారోగ్య శిబిరం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి సూరారం గ్రామంలో. శుక్రవారం సీజనల్ వ్యాధుల పట్ల మెడికల్ క్యాంపు నిర్వహించారు. జ్వరం, దగ్గు దమ్ము, జలుబు ఒంటి నొప్పులు, డయాబెటిస్, బ్లడ్ ప్రెషర్, రక్తపోటు. లాంటి లక్షణా లను గుర్తించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో పర్యటించి ఇంటి పరిసరాలలో నీటి నిలువలను, డ్రమ్ములు, గోళాలు కుండలు తదితర పాత్రలను ఉపయోగించే వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూ చించారు. పాత డ్రమ్ములు, కుండలు, డబ్బాలు, కొబ్బరి చిప్పలు సీసాలు లాంటివి ఇంటి పరశురాల్లో లేకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. అదేవిధంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చల్ల మధుసూదన్ ఆకస్మిక తనిఖీ చేశారు. పలిమెల, మహాదేవపూర్ మండలాల పరిధిలోని ఆరోగ్య ఆయుష్మాన్ కేంద్రాలు సూరారం, పంకెన పలిమెలతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబటిపల్లిని కూడా ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందరూ బాధ్యతయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఆయన వెంట డాక్టర్ మౌనిక, డిడిఓ డాక్టర్ జగదీష్, మెడికల్ ఆఫీసర్ సోనా జి, హెచ్ ఈఓ మాసుక్ అలీ, హెచ్ఎస్ సత్యనారాయణ, హెచ్ ఏ మరియా, నర్సింగ్ ఆఫీసర్ కనకదుర్గ, శైలజ, పద్మ, బ్యూలా, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.





ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మాధవ్‌కు అంతిమ వీడ్కోలు

నవతెలంగాణ-టేకుమట్ల

మండల పరిధి రాఘవాపూర్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ మండల నాయకులు అక్కల మాధవ్ మాదిగ అనారోగ్యంతో మృతిచెందగా పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ముందుగా మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. మాధవ్ అంతిమయాత్ర కార్యక్రమంలో చివరి వరకు పాల్గొని తుది వీడ్కోలు పలికారు. ఈ అంతిమయాత్రలో ఎమ్మార్పీఎస్, సీపీఐ(ఎం), బీఎస్పీ ఎంఎస్పీ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి, సీపీఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ బీఆర్ఎస్ టేకుమట్ల మండల మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, ఆకునూరి తిరుపతి, రేణిగుంట్ల శంకర్ మాదిగ దూడపాక శ్రీను మాదిగ, సంగీ రవి, బిఎస్పి ఆకినపల్లి మల్లయ్య, కొంద్ర ఓదెలు రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు. ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



ప్రభుత్వ ఆస్పత్రులకు పోలిస్ భద్రత

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు, సిబ్బందిపై దాడుల నియంత్రణకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లోని సీసీ కెమెరాలను స్థానిక పోలిస్ స్టేషన్లకు అనుసంధానించనుంది. 24 గంటలూ పర్య వేక్షణ చేయడంతోపాటు ప్రధాన గేట్ల వద్ద స్క్రీనింగ్, చెకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయనుంది. ప్రైవేటు ఆస్పత్రుల మాదిరిగానే రోగుల బంధువులకు విజిటర్స్ పాస్ అందించనుంది. వైద్యుల రక్షణకు కమిటీలు ఏర్పాటు చేయనుంది. దీంతో రోగులకు నష్టమా లాభమా అనేది వేచి చూడాల్సి ఉంది. ప్రభుత్వ హాస్పిటల్‌కి వచ్చే ఇతరులకు కూడా కొంత మేరకు డాక్టర్లతో ఇబ్బంది పడే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు

రక్షణ చర్యలు చేపట్టాలి


సెక్యూరిటీ గార్డుల ప్రాణాలు కాపాడాలి

సీఐటీయూ నాయకులు కంపేటి రాజయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



సింగరేణిలో రక్షణ చర్యలు చేపట్టాలని, సెక్యూరిటీ గార్డుల ప్రాణాలు కాపాడాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎస్సీఈయు - సీఐటీయూ) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య యాజమాన్య డిమాండ్ చేశా రు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సెక్యూరిటీ సిబ్బంది పని స్థలాలలో పాములు సంచరిస్తూ వారికి ప్రాణ హాని ప్రమాదం పొంచి ఉన్నదని అన్నారు. కేటీకే 6ఇంక్లైన్ న్యూ గేట్ వద్ద సెక్యూరిటీ గార్డ్ పనిచేసే రూముపై కప్పు నుండి పాము కిందపడిన ఘటన ఉందన్నారు. ఓపెన్ కాస్ట్ వన్ దొంగ చెక్‌పోస్ట్ వద్ద సెక్యూరిటీ పోస్ట్ వద్ద కూడా పాముల సంచారంతో సెక్యూరిటీ సిబ్బంది భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశాల చుట్టూ అడవి ప్రాంతంగా ఉండటం వల్ల పాములు సంచరిస్తున్నాయని, వాటిని నివారించమని గతంలో అనేకసార్లు సంబంధిత అధికారులకు చెప్పుకున్న పట్టించుకోలేదని అన్నారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన సెక్యూరిటీ అధికారి సమస్యను పరిష్కరించి తగిన రక్షణ కల్పించాలని కోరారు. పర్మనెంట్ చెక్ పోస్టులు కట్టకుండా అనేక సంవత్సరాలుగా తాత్కాలిక షెడ్డుతోనే ఇబ్బందికర పరిస్థితులలో సెక్యూరిటీ సిబ్బంది పనిచేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. రక్షణ విషయంలోహెల్మెట్ లేకపోతే డ్యూటీకి తీసుకోని యాజ మాన్యం కార్మికులకు సంబంధించిన వస్తువులు పెట్టుకోవటానికి సరైన బాక్సులు లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ మధ్యనే దొంగలు పడి కార్మికుల వస్తువులు దొం గిలించిన ఘటన ఉందన్నారు. యాజమాన్యం వెంటనే చొరవ తీసుకొని అన్ని మైన్‌లలో, డిపార్ట్మెంట్లలో సేఫ్టీ లాకర్స్ ఏర్పాట్లు చేయాలని కోరారు.



నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్, కాళేశ్వరం సబ్‌స్టేషన్ పరిధిలో నేడు ఉదయం 9గంటల నుండి ఉదయం 10గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని కోరారు.

ఐటిఐ ఏటీసీలో నూతన కోర్సులు

ఆర్‌డీడీ సీతారాములు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ప్రస్తుత కంప్యూటర్ యుగంలో యువత నూతన సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి పెట్టడానికి గాను ఐటిఐ లో నూతనంగా అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్‌డీడీ సీతారాములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో ఐటీడీఏ, ఐటీఐ ఆధ్వర్యంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లో ప్రవేశాల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్‌డీడీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మిక శాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య, ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా చొరవతో ఏటూరునాగారం ఐటీఐకి ఏటీసీ సెంటర్ మంజూరు అయ్యిందన్నారు. ఈ సెంటర్‌లో 6 నూతన కోర్సులను ప్రవేశపెట్టి 172 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే ఎంపికలు మొదలు పెట్టామన్నారు. 100 మంది విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. పదో తరగతి పూర్తి చేసిన వారికి ఈ ఆరు కోర్సులను ఇవ్వడం జరుగుతుందన్నారు. గిరిజన బాలబాలికలకు సదావకాశం అన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల గిరిజన విద్యార్థులకు ఉన్నతమైన స్థానానికి చేరవేసేందుకు ఈ కోర్సులను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీడీ పోచం, ఎస్ఓ రాజ్‌కుమార్, వివిధ మండలాల ఐటీఐ ప్రిన్సిపాల్ శేఖర్, వెంకటేశ్వరరావు, జగన్‌మోహన్‌రెడ్డి, సీడీపీఓ ప్రేమలత, జేడీఎం కొండల్‌రావు, జేఆర్‌పీలు భిక్షపతి, పాపారావు, సరస్వతి పాల్గొన్నారు.



నవతెలంగాణ

8

మహబూబాబాద్

శనివారం అక్టోబర్ 19, 2024 www.navatelangana.com



పర్వతారోహణ రంగంలో రికార్డ్ స్థాయి విజయాలు..

హైదరాబాద్‌లో యశ్వంత్‌కు ఘన సన్మానం

అభినందించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ

నవతెలంగాణ-మరిపెడ

యతెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రతిభావంతుడైన యువ పర్వతారోహకుడు బి.యశ్వంత్, సెప్టెంబర్ 19, 2024న 6,488 మీటర్ల ఎత్తయిన గోరిచెన్ పర్వతాన్ని అధిరోహించినందుకు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్‌శర్మ చేత యశ్వంత్‌ను సన్మానించారు. వ్యక్తిగత సమావేశంలో గవర్నర్ వర్మ యశ్వంత్ విజయాన్ని ప్రశంసిస్తూ అతనికి శుభాకాంక్షలు తెలిపారు, యశ్వంత్ భవిష్యత్తులో గొప్ప విజయాలు సాధించాలని ఆయన దీవించారు. యశ్వంత్ ఈ గౌరవాన్ని అరుణాచల్ ప్రదేశ్‌లోని గోరిచెన్ పర్వతాన్ని అధిరోహించిన అతిపిన్న వయస్సు కలిగిన వ్యక్తిగా రికార్డు సాధించిన తర్వాత పొందారు. ఈకీర్తి తెలంగాణ రాష్ట్రానికి, మొత్తం భారతదేశానికి గర్వకారణమని చెప్పవచ్చన్నారు. యశ్వంత్ పర్వతారోహణలో భారత జాతీయ పతాకాన్ని రెపరెపలాడిస్తూ యువతా శక్తి అట్లాగే జాతీయ గర్వాన్ని ప్రతిబింబించే గొప్ప క్షణాన్ని సాధించారని వెల్లడించారు. యశ్వంత్ తెలంగాణకు చెందిన యువ పర్వతారోహకుడు. ఆయన ధృఢనిశ్చయంతో, పర్వతారోహణ రంగంలో రికార్డు స్థాయి విజయాలను సాధించారు. ఇటీవల గోరిచెన్ పర్వతాన్ని అధిరోహించిన తర్వాత, ఆయన ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించాలనే లక్ష్యంతో ఉన్నారు, తన రాష్ట్రం అట్లాగే దేశాన్ని ప్రపంచ వేదికపై గర్వపడేలా చేయాలని భావిస్తున్నారని పలువురు ప్రశంసలు అందిస్తున్నారు.

పెరటికోళ్ల పంపిణీ..

స్వయం సహాయక సంఘాలకు ఉపాధి..

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఉషోదయ, మదర్ థెరిస్సా గ్రామైక్య సంఘాలలో పెరటి కోళ్ల పెంపకం ద్వారా స్వయం ఉపాధి కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సం ఘాలకు రుణాలు ఇచ్చి పెరటి కోళ్ల పెంపకానికి ప్రోత్సాహంగా పెరటి కోళ్లను పెంచుకోవాలని ఐకేపీ ఎపీఎం రాజీర్ అన్నారు. సందర్భంగా ఉప్పరపల్లి గ్రామంలో ఉషోదయ మదర్ థెరిస్సా గ్రామైఖ్య సంఘాలకు పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఐకేపీ సీసీ పిల్లి శ్రీనివాస్, చాగంటి శ్రీనివాస్, వత్సాల సాంబయ్య, విమల, నవీన్ స్వయం సహాయక సంఘాల సభ్యులు జ్యోతి, పద్మ ,రాధిక, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు ఎనర్జీ డ్రింక్స్ బిస్కెట్‌లు పంపిణీ

నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని గంధంపల్లి, కొత్తపేటలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఎనర్జీ డ్రింక్స్, బిస్కెట్ ప్యాకెట్లను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌జీఎస్ స్వచ్చంద సంస్థ వారు అందించిన ఎనర్జీ డ్రింక్స్‌ను తీసుకోవడం ద్వారా పిల్లలకు శక్తి పెరుగుతుందని తెలియజేశారు. ఈసందర్భంగా స్వచ్చంద సంస్థ వారికి విద్యార్థుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చాగర్లమూడి భాస్కర్‌రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కారుబోతుల రామ్మూర్తి, ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షులు బొమ్మగంటి రాంబాబు, చల్ల సురేష్, బోడ సాయి, అన్నపూర్ణ, సతీష్, మహేష్, మరకంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

మరమ్మత్తుల నేపథ్యంలో నేడు మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని మిషన్ భగీరథ ఎస్ఈ ఎ.సురేందర్ తెలిపారు. బొడ్లాడా గ్రామంలోని సంపు హౌస్ పరిధిలో ఉన్న ప్రధాన పైప్ లైన్ మరమ్మత్తు కారణంగా నెల్లికుదురు, దంతాలపెల్లి, తొర్రూర్, రాయపర్తి, పెద్దవంగర మండలాలకు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోనుందని తెలిపారు. ఈమండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు అసౌకర్యానికి సహకరించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ..

నవతెలంగాణ-గూడూరు

తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సమితి వారి ఆధ్వర్యంలో గూడూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తీగల వేణి నందు విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు ఫారూఖ్ మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలిపారు . అదేవిధంగా స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు అన్ని రకాలుగా సహకారం అందించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు క్రీడల్లో రాణించాలని, రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనాలని, చదువు మాత్రమే కాదు చదువుతో పాటూ క్రీడల్ని ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ఈ క్రీడా దుస్తులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, రాణి, ఉపాధ్యాయులు ధర్మానాయక్, పురుషోత్తంగౌడ్, సాంబయ్య సంపత్, లక్ష్మయ్య నాగరత్న రఫీ, మహేందర్, రవి, రాంప్రసాద్, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ..



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని ఏపూర్ గ్రామపంచాయతీలోని ప్రజలకు న్యూట్రిషన్ కిట్లను సీఐ కాశీరాం నాయక్ శుక్రవారం పంపిణీ చేశారు. ఇటీవల విష జ్వరాల బారిన పడి అనారోగ్యానికి గురైన గ్రామ ప్రజలకు ప్రతి కుటుంబానికి డా రొయ్యూరి సురేష్, లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షేపార్డ్ బేరా సొసైటీ వారి సహకారంతో ఎన్టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్ ఆధ్వర్యంలో ఇంటింటికి న్యూట్రీషియన్, జ్యూస్ కిట్లు, బియ్యం, పప్పు, బిస్కెట్ ప్యాకెట్లు, తదితర సామాగ్రిని అందించుటకు ముఖ్య అతిథిగా హాజరై గ్రామ ప్రజలకు న్యూట్రీషియన్ కిట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా సీఐ బానోత్ కాశీరామ్‌నాయక్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్, బేరా సొసైటీ వారు ఏపూరు గ్రామ ప్రజలకు సహాయం చేయడానికి ముందుకు రావడం చాలా ఆనందకరమని లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షేపార్డ్, బేరా సొసైటీ వారు వరద బాధిత కుటుంబాలకు చేదోడువాదోడుగా ఉంటూ ఎంతో మంది పేద ప్రజలకు ఎనర్జీ ఫుడ్ ను అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారురన్నారు. మరెన్నో సేవా కార్యక్రమాలుచేయాలని ఆకాంక్షిస్తూ అభినందించారు. ఈకార్యక్రమంలో ఏపూరు గ్రామ పెద్దలు బానోత్ చందా, వాంకుడోత్ చందూలాల్, వాంకుడోత్ గోపీనాథ్, భానోత్ ఈశ్వర్, కొండాపురం సుధాకర్, అజ్మీరా ఈశ్వర్, వంకుడు భద్య, భయ్యా మల్లేశం, భానోత్ తరుణ్, సిద్ధు, రాకేష్, లోకేష్, భగత్ సింగ్, అధ్యరామ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ పంప్ ఆపరేటర్ మృతి

దహనసంస్కారాలకు రూ.పదివేల ఆర్థికసాయం

నవతెలంగాణ-గూడూరు

గూడూరు గ్రామపంచాయతీ సిబ్బంది పంపు ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న ఎండి మీరా సాబ్ అనారోగ్య తో మృతి చెందారు. ఆయన మతి పట్ల గ్రామపంచాయతీ సిబ్బంది ప్రగాఢ సానుభూతి తెలిపి గ్రామపంచాయతీ నుండి దహన సంస్కారాల కింద రూ.పదివేలు గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్, గూడూరు తహసీల్దార్ శ్వేత అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వీరస్వామి, ఎంపీఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు బీమానాయక్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జర్నలిస్ట్ కేవీ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కురవి



మహబూబాబాద్ జిల్లా కురవి ఉమ్మడి మండల జర్నలిస్ట్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల కార్యవర్గ సభ్యులు కాకి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మండల జర్నలిస్ట్ ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ వీరభద్ర మినీ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వెంకట్ రెడ్డికి శాలువా కప్పి సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వెంకట్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా దాడుల నియంత్రణ కమిటీ సభ్యులు బేతమల్ల సహదేవ్, టీయూడబ్ల్యూజే(ఐజేయూ) కురవి మండల ప్రధాన కార్యదర్శి తేజవత్ ప్రమోద్ నాయక్, సీరోలు మండల ప్రధాన కార్యదర్శి మడ్డి వీరన్నగౌడ్, కోశాధికారి ఆమెడ నాగరాజు, కార్యవర్గ సభ్యులు పెద్దబోయిన శ్రీశైలం యాదవ్, పిడమర్తి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదుకు యువతను చైతన్యం చేయాలి



కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

యువతను ఓటు నమోదుకు చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) డేవిడ్‌తో కలిసి స్పెషల్ సమ్మరీ రివిజన్-2025, స్వీప్ ఆక్టివిటీస్‌పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహి ంచారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్-2025 స్వీప్ ఆక్టివిటీస్ ద్వారా జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఓటరుగా నమోదు చేసుకోనుటకు, యాక్షన్ ప్లాన్ ప్రకారం విద్యాసంస్థలు, గ్రామీణ, పట్టణ పరిధిలలో బూత్ లెవెల్ అధికారులు, స్వయం సహాయక బృందాలు, ఎన్నికల విభాగం సిబ్బంది, యువతలో చైతన్యం కల్పించి ఓటరుగా నమోదు చేసుకొనుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈసమావేశంలో డీఆర్‌డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్, మధుసూదన్‌రాజు, స్వీప్ నోడల్ అధికారి జి.మరియన్న, డీపీవో హరిప్రసాద్, డీఈవో రాజేశ్వర్, కలెక్టర్ పరిపాలన అధికారి పవన్‌కుమార్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినివిద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలి

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లను సిద్ధం చేయాలి

టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -3 పరీక్షల నిర్వహణపై చైర్మన్ మహేందర్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహి ంచారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, సంబంధిత అధికారులతో కలిసి లిజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్, ప్రభుత్వం, అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే గ్రూప్-02, గ్రూప్-03పరీక్షలు నిర్వహణకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని, స్ట్రాంగ్ రూములను సిద్ధం చేయాలని, రూట్ మ్యాప్‌ల ప్రకారం సిబ్బందిని నియమించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. మూడు పేపర్స్‌లకుగానూ నవంబర్ 17 తేదీన ఉదయం, సాయంత్రం, రెండవ రోజు 18న ఉదయం ఒక పేపర్‌లకు పరీక్షలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో (21) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో మహబూబాబాద్ డివిజన్ (13), తొర్రూరు డివిజన్ (8) ఉన్నాయని, జిల్లా వ్యాప్తంగా 7704, మంది పరీక్షలకు హాజరవుతున్నారని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్, రెవెన్యూ సంబంధితశాఖల సిబ్బందితో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని, పరీక్షల నిర్వహణకు అన్ని విధాల సిద్ధంగా ఉన్నామని టీజీపీఎస్సీ చైర్మన్‌కు తెలిపారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్, తొర్రూర్ ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ బలరాం నాయక్, తహసీల్దార్ భగవాన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

నేరస్థులపై నిరంతర నిఘా ఉంచాలి: ఎస్పీ

ఉత్తమ సేవలందించిన అధికారులకు రివార్డ్స్..

నవతెలంగాణ-మహబూబాబాద్

నేరస్తులపై నిరంతర నిఘా ఉంచాలని సైబర్ క్రైమ్ బాధితులు కోల్పోయిన డబ్బు త్వరగా రిఫండ్ అయ్యే విధంగా చూడాలని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్‌కేకన్ తెలిపారు. శుక్రవారం నెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించి జిల్లా లో గత నెలలో నమోదు అయిన యూఐ కేసులు, గ్రేవ్ యూఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ ఎస్టీ యూఐ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, ఫోక్సో కేసులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు చేయాలని, తద్వారా చట్టపరిధిలో నిందితులకి కఠినమైన శిక్షలు పడేలా చూడాలన్నారు. గ్యాంబ్లింగ్, గుట్కా ,గంజాయి ,పేకాట వంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను పోలీస్ అధికారులు, సిబ్బందికి రివార్డ్లు అందజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రీనివాస్, మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు, సీఐలు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు, డీసీఆర్‌బీఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, ఐటీ సెల్ ఇన్స్‌పెక్టర్ నరేందర్, సైబర్ సీఐ వెంకటేశ్వర్లు, అన్ని విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలి

ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని ఎస్‌టీయూమహబూబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి డిమాండ్ చేశారు. శుక్రవారం తొర్రూర్ పట్టణంలోని హైస్కూల్‌లో టీచర్స్ ఎమ్మెల్సీలో భాగంగా ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నప్పటికీ పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. అదేవిధంగా పీఆర్‌సీ గడువు ముగిసినప్పటికీ ఇప్పటివరకు కొత్త పీఆర్‌సీ విధివిధానాలు ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. ఈనెల 23న రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కేబినెట్ సమావేశంలో వెంటనే నాలుగు డీఏలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పీఆర్‌సీని వెంటనే అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులను ఆదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఎస్‌టీయూ నాయకులు తాండాల చంద్రప్రకాష్, చంద్రమౌళి, ప్రభాకర్‌రావు, పోలోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-మహబూబాబాద్

మానుకోట జిల్లా మహబూబాబాద్ మండలం దామ్యతండా గ్రామపంచాయతీలో శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి పరీక్ష కేంద్రాన్ని నిర్వహించారు. దామ్య తండా గ్రామపంచాయతీలో ఆరు తండాలు కలవు, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ రొయ్యూరు సురేష్, సీపీఐ మండల నాయకులు బానోత్ లింగ నాయక్ ఆధ్వర్యంలో శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రొయ్యూర్ సురేష్ మాట్లాడుతూ గిరిజన తండాలలో ఉచిత మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకొని, శ్రీ సత్య చారిటబుల్ కంటి హాస్పిటల్ వారు ఉచితంగా క్యాట్ రాక్ ఆపరేషన్లు ఉచితంగా చేస్తున్నారు. కావున శ్రీ సత్య చారిటబుల్ కమిటీ హాస్పిటల్ వారికి సహకరించి, ఈఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలన్నారు.గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ చైర్మన్ రొయ్యూరు సురేష్, శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ మేనేజర్ ధారావత్ బాలు నాయక్, డిఓఏ సహాయ కంటి వైద్యులు అంగోత్ అఖిల్, తండా నాయకులు బానోత్ లింగ్యా నాయక్, బానోతు లింగ నాయక్ సీపీఐ ఆధ్వర్యంలో శ్రీసత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ పిఆర్‌ఓ భూక్య మోహన్ నాయక్, ఆశ, తండా ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

క్షయ వ్యాధిని అంతం చేయాలి..

నవతెలంగాణ-మరిపెడ

క్షయ వ్యాధిని నిర్మూలించాలని, వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోత్ రవి నాయక్ అన్నారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడలో క్షయ (టీబి)వ్యాధి నిర్ధారణ కొరకు 2 వారాలు నుండి తగ్గని దగ్గు, జ్వరం ఉన్న వారి నుండి మండలం లో ఉన్న గ్రామాల నుండి తెమడ (కళ్లే)44 శాంపిల్స్ తీసుకొని రావడం జరిగిందని డాక్టర్ గుగులోతు రవి తెలిపారు. ఈ శాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపి టీబీ నిర్ధారణ అయితే 6 నెలలు ఉచిత చికిత్స రూ.500 పారితోషికం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మండలం లో టీబీని అంతం చేయడం కొరకు వయోజన బీసీజీ వాక్సిన్ కోసం ఇప్పటికే సర్వే చేయడం జరిగిందని త్వరలో వారందరికీ బీసీజీ వాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ రవి వివరించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ సుదర్శన్, ల్యాబ్ టెక్నీషియన్ అనిత, రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, ఎఎన్ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



పెండింగ్ డీఏలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-దంతాలపల్లి

టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలలను శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు కొండ యాకయ్య మాట్లాడుతూ ఆరు నెలలకు ఒకసారి ఇవ్వాల్సిన డీఏలు గత రెండున్నర సంవత్సరాలుగాచెల్లించకపోవడం వల్ల 5 నెలల డీఏలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ 5 డీఎలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, అలాగే జులై 2023 నుండి పీఆర్‌సీ అమలు చేస్తూ పీఆర్‌సీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొమ్మనబోయిన వంశీకృష్ణ ఉపాధ్యక్షులు రాపోల్ విజయ్‌కుమార్, భూక్య పార్వతి రాథోడ్, కోశాధికారి ఎ.చిరంజీవి, కార్యదర్శులు కె.రామారావు, డి.రమేష్ తదితరులు పాల్గొన్నారు

గ్రామీణస్థాయి క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-గార్ల:

శ్రీ వేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని మర్రిగూడెం గ్రామంలో శుక్రవారం నాలుగు జిల్లాల గ్రామీణ స్థాయి క్రీడలను శుక్రవారం ఎంఈవో మంకిడి వీరభద్రం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పనులతో బిజీగా ఉండే యువకులు ఇలాంటి క్రీడలను ఆడటం ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక ధృఢత్వం కలుగుతుందని చెప్పారు. ఆసక్తి గల క్రీడా కారులు ఈ కీడలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బంజర యువజన సేవా సంఘం వ్యవస్థాపకులు భూక్య కస్నానాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, అడ్వకేట్ హరినాయక్, సభ్యులు బి.మల్లిబాబు, భూక్య రాంసింగ్, మాళోతు. శాంతికుమార్, పెద్దలు బి.నాగేశ్వరరావు, లాలునాయక్, చిలక బాబు, బి.సురేష్, రాంగౌడ్, యువత, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్

రూ.14 లక్షల 63 వేల విలువ గల 20 తులాల బంగారం స్వాధీనం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో గత కొంత కాలంగా వరుస చైన్ స్నాచింగ్ లు జరుగుతున్నందున ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఆదేశాల మేరకు చెన్నయ్య అడిషనల్ ఎస్పీ క్రైమ్స్ పర్యవేక్షణలో మహబూబాబాద్ డీఎస్పీ ఎన్.తిరుపతిరావు ఆధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ సీసీఎస్ పోలీసులు 4 బృందాలుగా ఏర్పడి శుక్రవారం ఉదయం 6గంటలకు వాహనాలు తనిఖీ చేయుచుండగా మహబూబాబాద్ ఇల్లందు రోడ్ ఆర్తి గార్డెన్ దగ్గరలో ఒక వ్యక్తి అనుమానస్పదంగా బయ్యారం వైపు నుండి మహబూబాబాద్ వైపుకు హీరో స్పెండర్ బైకుపై వస్తూ పోలీసు వారిని చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా వెంబడించి పట్టుకోవడం జరిగిందని ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారంకు చెందిన డ్రిల్లింగ్ మిషన్ వర్క్ చేసే ఆంగోతి విక్రమ్ అనే వ్యక్తి తన తల్లిదండ్రులతో కలిసి 2013 వరకు ఖమ్మం లో ఉండేవాడు. ఆతర్వాత విక్రం తల్లిదండ్రులు గార్ల,బయ్యారంలకు షిఫ్ట్ అయ్యారు. దీంతో విక్రమ్ కిరాయి ఇంట్లో ఉంటూ డిగ్రీ చదువుతున్న సమయంలో సెల్ ఫోన్‌లో ఆన్ లైన్ బెట్టింగ్ ఆడటం అలవాటు పడి డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలైయినట్లు తెలిపారు. తిరిగి డబ్బులు ఎలా సంపాదించాలని సెల్ ఫోన్ ఫేస్ బుక్ లో చైన్ స్నాచింగ్ సీన్లు చాలాసార్లు చూసి, తను కూడా అలాగే చైన్ స్నాచింగ్ లు చేసి డబ్బులు సంపాదించి, అప్పులు తీర్చి తిరిగి ఆన్ లైన్ బెట్టింగ్‌లు ఆడుతూ జల్సాలు చేస్తూ బతుకుదామని ప్రణాళిక సిద్ధం చేసుకొని గత సంవత్సరం నుండి తన తండ్రి హీరో స్పెండర్ ప్లస్ బైక్ పై ఖమ్మం మహబూబాబాద్ జిల్లాల ఏరియాలో తిరుగుతూ ఒంటరిగా వెళ్లే మహిళల మెడలలో ఉన్న బంగారు వస్తువులను లాక్కొని దొంగతనాలు చేశాడన్నారు. గొలుసు దొంగతనాలకు వెళ్లేటప్పుడు ఎవరు గుర్తుపట్టకుండా తమ బైక్ యొక్క నెంబర్ ప్లేట్‌ను తొలగించి ముఖానికి మాస్క్ ధరించి చైన్ స్నాచింగ్‌లు చేశాడన్నారు. ఇప్పటివరకు మహబూబాబాద్ పట్టణంలో కృష్ణ కాలనీ లో ఒకటి, బ్యాంక్‌కాలనీలో రెండు, కంకర బోడు ఏరియా లో ఒకటి చొప్పున మొత్తం 4, ఖమ్మం టౌన్ ఏరియాలో 7 గొలుసు దొంగతనాలు చేశాడన్నారు. , తాను దొంగిలించిన బంగారు వస్తువులను ఎవరికైనా అమ్ముకునేందుకు తమ స్పెండర్ బైక్ పై మహబూబాబాద్ కు వస్తుండగా మహబూబాబాద్ ఆర్తి గార్డెన్స్ వద్ద పోలీసు వారు పట్టుకోవడం జరిగిందన్నారు. ఈకేసులో విశ్వసనీయ సమాచారం సేకరించి నేరస్తులను పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ ఇన్స్‌పెక్టర్ పి.దేవేందర్, సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ హతీరాం నాయక్, సీసీఎస్ ఎస్సై తహర్ బాబా, ఎస్సై బి.విజయ్‌కుమార్, సిబ్బంది పీసీలు నరేష్, కె.బాలు హెచ్‌జీ సీహెచ్. మధుసూధన్‌రెడ్డిలను ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్‌కేకన్ అభినందించారు.

గిరిజన విద్యను బలోపేతం చేయాలి

ఆట జిల్లా అధ్యక్షులు పెనుక ప్రభాకర్

నవతెలంగాణ-కొత్తగూడ



ఐటీడీఏ ఏటూర్‌నాగారం ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగుతున్న 19 గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, 104 గిరిజన ప్రాథమిక పాఠశాలలు, ఆరు ఎస్టీ బాలుర హాస్టళ్లు, 9 పోస్టుమెట్రిక్ హాస్టల్లో విద్యావిధానం కుంటుపడుతుందని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పెనుక ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు జరిగి రెండు నెలలు కావస్తున్నప్పటికీ ఇంకా ఏకోపాధ్యాయ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను రిలీవ్ చేసినప్పటికీ వారి స్థానంలో ఇంకా సర్దుబాటు జరగకపోవడం బాధాకరమని, కొత్తగా బదిలీలు జరిగిన సందర్భంలో ఖాళీ అయిన ఎస్‌సీఆర్‌పీల స్థానంలో ఇంతవరకు నియమించకపోవడం శోచనీయమన్నారు. జిల్లా మానిటరింగ్ అధికారి ఏసీఎంఓ బదిలీ స్థానంలో ఇంతవరకు దిక్కులేని పరిస్థితి ఏర్పడిందని, విద్యార్థులు అధికంగా ఉన్న పాఠశాలలకు ఇంతవరకు సర్దుబాటు చేయకపోవటం మూలంగా విద్యార్థుల సిలబస్ అయ్యే పరిస్థితి కనబడుటలేదని, ఉపాధ్యాయులకు సంబంధించి సర్వీస్ అంశాలను పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని, ఉపాధ్యాయుల సర్వీసు పుస్తకాలను నెలల తరబడి పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ విద్యార్థులకు సరైన మెటీరియల్ అందించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఉపాధ్యాయ సంఘాల సమన్వయంతో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఈకార్యక్రమంలో సంఘ నాయకులు రేగ పాపయ్య సుబ్బారావు, వాసం వీరస్వామి, శ్రీనివాసులు, పూనెం పూర్ణచందర్, ఇరుప దేవేందర్ మద్దెల సారయ్య, నాయకులు పాల్గొన్నారు.

ఇండియన్ ట్రేడ్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శుల నియామకం

నవతెలంగాణ-కొత్తగూడ

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.వీరేందర్ తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం మండల అధ్యక్షులుగా నామోజు కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పాకాల స్వామిలను అధికారికంగా నియమించినట్లు తెలిపారు. అట్టి నియామక పత్రాన్ని శుక్రవారం పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తల కోసం కష్టపడిన వారిని అధిష్టానం తప్పక గుర్తిస్తుందని, వారు ఎక్కడ ఉన్నా క్రమశిక్షణకు ఫలితంగా పదవుల వస్తాయన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి, సీనియర్ జిల్లా నాయకులు కందిమల్ల మధుసూదన్‌రెడ్డి మాజీ జడ్పీటీసీ, కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, బొల్లు రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సంపేట వెలుదండి వేణు, టౌన్ ఉపాధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం కృష్ణ, స్వామిలు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో మాకు అధికారికంగా ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా . నియమించినందుకు మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

